నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం
4 మే 2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల







# జగన్ అరాచకాలను సాగనివ్వం



పొదిలి, మేజర్‌న్యూస్: జగన్ మోహన్‌రెడ్డి నీ అరాచకాలను ఇక సాగనివ్వమని టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక చిన్నబస్టాండ్‌లో జరిగిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడారు. ప్రజలు నమ్మి ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని విమర్శించారు. రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను జగన్ మిగిల్చాడని మండిపడ్డారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకపోగా గంజాయి, మాదక ద్రవ్యాల విక్రయాల్లో ఏపిని నెంబర్ 1 స్థానంలో నిలిపాడని మండిపడ్డారు. నీ స్వలాభం కోసం జె బ్రాండ్లు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాడ న్నారు. సిఎం జగన్ ఒక అహంకారి, ఒక సైకో అని విమర్శించారు. జగనన్న భూరక్షణ చట్టం వల్ల ప్రయోజనం లేదన, ఈ చట్టం భవిష్యత్తులో రైతుల మెడలకు ఉరితాళ్లావుతాయన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే భూరక్షణ చట్టాన్ని రద్దుచేస్తానని హామీనిచ్చారు. జగన్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ ప్రజలకు టిడిపి అండగా ఉంటుందని హామీనిచ్చారు. బిసిలకు ఏటా 30 వేల కోట్లు బడ్జెట్

మిగతా 3లో



గంజాయి, మాదకద్రవ్యాల విక్రయాల్లో రాష్ట్రానికి మొదటిస్థానం

జె బ్రాండ్లతో ప్రజల ప్రాణాలతో చెలగాటం

సర్వజనుల సంక్షేమమే ఎన్డీఏ కూటమి ధ్యేయం

అధికారంలోకి వస్తే వెంటనే వెలుగొండ పూర్తి

పొదిలి మండలానికి నీరందిస్తాం

మార్కాపురం నియోజక వర్గాన్ని జిల్లా చేస్తాం

ఎర్రచందనం స్మగ్లర్ కావాలో.. సేవ చేసే నాయకుడు కావాలో తేల్చుకోవాలి

ఎంపి అభ్యర్థి మాగుంట, ఎమ్మెల్యే అభ్యర్థి కందులను గెలిపించండి

ప్రజాగళం సభలో తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు

## వెలిగొండ పూర్తి బాధ్యత
# కూటమి ప్రభుత్వానిదే

ప్రకాశం జిల్లాని సశ్యశ్యామలం చేస్తాం - వెలిగొండను నిర్లక్ష్యం చేసిన వైసిపి ప్రభుత్వం

ప్రాజెక్టు పూర్తి చేసి ఎన్నికలకు వెళ్తానన్న జగన్ ఖాళీ సొరంగాల ప్రారంభం

ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎంపి అభ్యర్థి మాగుంటను గెలిపించాలి

వారాహి విజయభేరీ సభలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్



గిద్దలూరు, మేజర్‌న్యూస్ : వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిదేనని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం గిద్దలూరులో జరిగిన వారాహి విజయభేరి సభలో ప్రసంగించారు. గిద్దలూరు అసెంబ్లీ అభ్యర్థి అశోక్ రెడ్డి, ఒంగోలు లోక్ సభ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గిద్దలూరులో మా జనసైనికుడు వెంగయ్య నాయుడుని వేధించి ఆత్మహత్య చేసుకునేలా చేశారు. ఇక్కడ ఎమ్మెల్యేని ఓడించకపోతే మాది జనసేనే కాదు అని చెప్పాను. పారిశుధ్యం బాగాలేదని అడిగితే వేధించి ఆత్మహత్య చేసుకునేలా చేశారు. నిండు నూరేళ్లు ఉండాల్సిన ఆయన భార్య పసుపు కుంకుమలు చెరిపేశారు. ఇక్కడ అభ్యర్థి ఎవరైనా వైసీపీని ఓడించి తీరుతాం, వైసీపీ బెదిరింపులు, గూండాగిరికి భయపడేదే లేదు. ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం, రాయలసీమ వెనకబాటుతనం అంటారు. ప్రకాశం జిల్లా వెనకబాటుతనం గురించి ఎవరూ మాట్లాడరు. మా నాన్న ఉద్యోగరీత్యా రాష్ట్రంలో అన్ని జిల్లాలు తిరిగాం, ఇక్కడ ఒంగోలు, కనిగిరి ప్రాంతాల్లో ఉన్న ఫ్లోరోసిస్ ఇబ్బందులు కళ్లారా చూశాను. వెలిగొండ ప్రాజెక్టు వస్తే మార్కాపుం, గిద్దలూరుతో పాటు నెల్లూరు జిల్లాకు కూడా ఉపయోగపడుతుంది.

### జగన్ బెదిరిస్తున్నాడు...

వైసీపీ ఎమ్మెల్యేలు ఎవ్వరు అందలం ఎక్కినా మన భవిష్యత్తుని చంపేస్తారు. ఎవరైనా రెండు చేతులు ఎత్తి ఓట్లు అడుగుతాం, ఈ ముఖ్యమంత్రి వేలు చూపిస్తూ సిద్ధం మీరు ఓటు వేయాలి అంటూ బెదిరిస్తున్నాడు. ఆ బెదిరింపులు నీ ఇంట్లో, నీ నియోజకవర్గంలో చేసుకో రాష్ట్రంలో ఎవరు భయపడతారు. ప్రజలు ఇచ్చిన ధైర్యంతో పార్టీని

మిగతా 3లో

# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని 21వ డివిజన్‌లో ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ చేపట్టిన రోడ్‌షోకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఒంగోలు బిజేపి అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రోడ్ షోకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. క్యానాయ్‌పై దామచర్ల విక్టరీ సింబల్ చూపిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం సాధ్యపడుతోందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు పేదలకు వరం అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే అన్నీ వర్గాల ప్రజలు ఎంతో మేలు జరుగుతోందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమిని గెలిపించాలని కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రత్యేక ప్రణాళిక ద్వారా ఒంగోలు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నెంబర్ వన్ స్థానంలో నిలుపుతానని హామీ ఇచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను

మిగతా 3లో





సూపర్ సిక్స్ పథకాలతో ఆర్థిక వెలుగులు

సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించండి

ఒంగోలును సుందరంగా తీర్చిదిద్దుతా

21వ డివిజన్‌లో దామచర్ల రోడ్‌షో

## కూటమి అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా కృషి చేస్తాం: గోగన ఆదిశేషు



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం ముత్తాయిపాలెం గ్రామంలో బాపట్ల నియోజకవర్గం కూటమి అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజును, పార్లమెంట్ అభ్యర్థి తేనేటి కృష్ణ ప్రసాద్ ను గెలిపించాలని ఆ ప్రాంత దివ్యాంగుల ఇంటికి వెళ్లి ప్రచారం చేశారు జనసేన పార్టీ దివ్యాంగుల జన సైనికుడు గోగన ఆదిశేషు.ఈ సందర్భంగా ఆదిశేషు మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు దివ్యాంగులకి 3000 రూపాయలు పెన్షన్ అందించారని, 2019 నుంచి 2024 వరకు జగన్మోహన్ రెడ్డి అయిదు సంవత్సరాల్లో రూపాయి కూడా పెంచకుండా దివ్యా ఓంగుల్ని ఇబ్బందులు గురి చేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు నాయుడు దివ్యాంగులందరికి 6000 రూపాయలు పెన్షన్ మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని,బాపట్ల నియోజకవర్గం లో ఉన్న నా ఒక్క దివ్యాంగుల అన్నదమ్ములకు అక్క చెల్లెలికి పెద్దవారికి వారి మన కుటుంబ సభ్యులు అందరూ కూడా కూటమి అభ్యర్థికే ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభా వంతుల అధ్యక్షులు పాత్రు బాలసుందర్. పాత్రు లక్ష్మి, వీర్రాజు, నాగరాజు, సుబ్రమణ్యం, రామారావు, పాల్గొనవారు.

## పండు పండు ఎన్నికల పండు యాపిల్ దాని పేరు



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మూలపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న ఎస్టీ కాలనీలో పర్యటించిన స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి బాపట్ల అసెంబ్లీ కొచ్చెర వినయ్ రాజు.అతని యొక్క మేనిఫెస్టో ప్రతి ఒక్కరికి వివరించి కాలనీవాసులు 13.05. 2024 . తేదీన జరిగే ఎన్నికలలో మీరందరూ యాపిల్ గుర్తు మీద ఓటు వెయ్యాలని కోరారు.మీరందరూ ఓట్లు వేసి ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ఈ కాలనీలో గడిచిన ఐదేళ్ల పాలకులకు పట్టని ప్రధాన సమస్యలు నేను తీరుస్తానని 50 మందికి ఇళ్ల స్థలాలను మీరు ఉంటున్న దగ్గరలోనే మంజూరు చేపిస్తానని, రెండు ఎకరాల స్మశాన వాటిక స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చారు.

## షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు: ఎమ్మెల్యే అనగాని



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: స్థానిక వీర రాఘవపేటలో గల శ్రీ షిరిడి సాయిబాబా 28వ వార్షికోత్సవం కమిటీ వారు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఆఖరి రోజు ప్రత్యేక మల్లె పూలతో అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రేపల్లె శాసనసభ్యులు అనగాని పాల్గొన్నారు. వేద పండితుల చేత పూర్ణకుంభంతో మంగళ వాయిద్యాలతో ఎమ్మెల్యే అనగానికి కమిటీ వారు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదా లు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రావూరి ఆంజనేయులు, కార్యదర్శి దివి రాంబాబు, మండల పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నారావు, ఎం ఆర్ కే మూర్తి, నాగుల నరేంద్ర, పేరం శంకర బాబు పాల్గొన్నారు.

# యువత, ఉద్యోగ, ఉపాధి కోసం చంద్రబాబు మళ్లీ రావాలి

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ యువత, ఉద్యోగ, ఉపాధి కోసం చంద్రబాబు మళ్లీ రావాలనే కార్యక్రమం బాపట్ల కమ్మ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ యువత, విద్యార్థులతో బాపట్ల నియోజకవర్గ టీడీపి మిత్రపక్ష కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు యువతను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్తు యువతేనని, వివిధ ఉద్యోగ, ఉపాధి రంగాలలో వారికి అవకాశాలను కల్పించి యువశక్తిని అద్భుత మేథాశక్తిగా దేశానికి అందించడమే చంద్రబాబు ప్రధాన లక్ష్యంగా చేసుకున్నారన్నారు. అందుకోసమే నిరుద్యోగులకోసం ఇరవై లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా, ఉద్యోగం వచ్చేవరకూ నెలకు నిరుద్యోగ భృతిగా మూడు వేల రూపాయలు అందిస్తూ వారికి ప్రోత్సహించే దిశగా చంద్రబాబు నాయుడు ప్రణాళికను



రూపొందించాలన్నారు. విద్యార్థిగా సరదాలు, సంతోషాలు అన్నింటినీ ఎలాగైతే సెలబ్రేట్ చేసుకుంటారో? అదేరకంగా బాధ్యతలను సైతం గుర్తెరిగి నడుచుకోవాలన్నారు, అప్పుడే ఆరోగ్యకరమైన పౌరసమాజ నిర్మాణం సాధ్యపడుతుందన్నారు. నిరాశ చెందకుండా వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగపరచుకుంటూ ముందుకెళ్లాలని వేగేశన యువతకు సందేసించారు. వచ్చేదంతా మంచి రోజులేనని, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన విషయంలో చంద్రబాబు నాయుడు కి ఒక స్పష్టత ఉందని అందరికీ మంచి జరుగుతుందని భరోసా ఇచ్చారు. జనసేన బాపట్ల నియోజకవర్గ సమన్వయ కర్త నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ సంకీర్ణ కూటమితో యువతకు మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరుకుతాయని, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, కేంద్రంలో మోడీ యువతకు ఉజ్వల భవిష్యత్తును కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.బాపట్ల జిల్లా యువ మోర్చా అధ్యక్షులు నాశన మణికుమార్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ,రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, జనసేనాని పవన్ కళ్యాణ్ కలయికే ఒక అద్భుతమని రాష్ట్రప్రయోజనాలతో పాటు దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కూటమిగా ఏర్పడ్డారన్నారు.యువత భవిష్యత్తుకు ఒక నిర్దిష్టమైన ప్రణాళికలు రూపొందించబడ్డాయన్నారు.

# నరాలశెట్టి వ్యూహం టీడీపీ పట్టణ మెజార్టీ 10000 పై మాటే

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల రాజకీయ చరిత్ర లో 45 సంవత్సరాలు సుదీర్ఘ అనుభవం ఉన్న మాజీ మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ టిడిపి చేరికతో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి నూతన ఉత్సాహంతో తెలుగుదేశం పార్టీ ఉరకలేస్తుంది రోజురోజుకీ పెరుగుతున్న చేరికలు నరాలశెట్టి వ్యూహం తో బాపట్ల నియోజకవర్గ టిడిపి పట్టణ మెజార్టీ 10,000 దాటుతుందని విశ్లేషకులు అంచనా నరాల శెట్టి తో పాటు వైసీపీలో పనిచేసిన నాయకులు టిడిపికి క్యూ కట్టడం నిదర్శనం. బాపట్ల పట్టణంలోని మాజీ కౌన్సిలర్స్ మరియు స్థానిక నాయకులు బాపట్ల శాసనసభ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ లోకి చేరడమైనది బాపట్ల 30 వార్డు మాజీ కౌన్సిలర్ షేక్ అస్మతుల్లా బేగ్, 16 వార్డ్ కౌన్సిలర్ కొటికలపూడి రత్నకుమారి 24 వ వార్డు నుండి కాపు సంఘం సెక్రటరీ పాలెం సుబ్బారావు కార్పెంటర్ అసోసియేషన్ నుండి దేవిరెడ్డి సుబ్బారావు, ఇమ్మడిశెట్టి వారి పాలెం నుండి ఇమ్మడిశెట్టి



నాగరాజు, దర్శి పెద్దా మస్తాన్ నగర్ నుండి బి కె నాయుడు, హనుమంతరావు నగర్ కాలనీ నుండి భీమా కోటేశ్వరరావు, 34 వ వార్డు దరివాద కొత్తపాలెం నుండి దొంతిన రామిరెడ్డి కొత్తపాలెం నుండి కోకిరామిరెడ్డి పార్టీ కండువాలు కప్పుకొని తెలుగుదేశం పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమంలో బాపట్ల మాజీ మున్సిపల్ చైర్మన్ నరాల శెట్టి ప్రకాష్ రావు, తిరుమల శెట్టి సాంబశివరావు, కొటికలపూడి సురేష్, కోనపురెడ్డి అవినాష్ నాయుడు, జీకే నాయుడు, చేజర్ల సతీష్, రాయపూడి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జై భారత్ పార్టీని గెలిపించాలి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ప్రజాశ్రేయస్సు కొరకు పాటుపడే అభ్యర్థులను రానున్న ఎన్నికల్లో గెలిపించుకోవాలని జై భారత్ పార్టీ అభ్యర్థి దూరు భాగ్యరాజ్ తెలియజేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నియోజకవర్గంలోని వరాహపురం, జంపని,క్రాప, కొల్లూరు,గ్రామాల్లో పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ జై భారత్ పార్టీ మేనిఫెస్టోను వివరించారు.ప్రజలకు సంక్షేమ పథకాలు,సుపరిపాలన అందించే విధంగా పార్టీ మేనిఫెస్టో తయారు చేయడం జరిగిందన్నారు. ప్రజలు జై భారత్ పార్టీని ఆదరించి రానున్న ఎన్నికల్లో "టార్చ్ లైట్" గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని భాగ్యరాజ్ విజ్ఞప్తి చేశారు.

# సీఎం జగన్మోహనరెడ్డితోనే సుపరిపాలన సాధ్యమయ్యింది: మోపిదేవి

నగరం, మేజర్‌న్యూస్ : దేశంలో మరెక్కడాలేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాలనలో సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ తీసుకువచ్చి ప్రజలకు సుపరిపాలన అందించారని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణరావు, రేపల్లె అసెంబ్లీ నియోజక వర్గ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్‌లు అన్నారు. శుక్రవారం రేపల్లె అసెంబ్లీ నియోజక వర్గ వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక మండల పరిధిలోని పెద్దవరం, కొలగానివారిపాలెం, ధూళిపూడి, అద్దంకివారిపాలెం, కారంకివారిపాలెం గ్రామ సచివాలయాల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మోపిదేవి, ఈవూరులు ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ ప్రతి కుటుంబం సంక్షేమ ఫలాలు అందుకున్నారని, రాబోయే పాలనలో తిరిగి వైఎస్సార్



సీపీని గెలిపించి మరింత అభివృద్ధికి, సంక్షేమానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అలవికాని, అమలుకు నోచుకోని పథకాలతో మళ్ళీ రాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని, ఓటర్లు ఆయన మాటలు నమ్మవద్దని హితవుపలికారు. ఈనెల 13న జరిగే సాధారణ ఎన్నికల్లో వైకాపా బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్, ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌లకు ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. ముందుగా ఆయా గ్రామాల్లోని చర్చిలు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, బాపట్ల బుడా ఛైర్మన్ దేవినేని మల్లిఖార్జునరావు, ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య, మాజీ ఎంపీపీలు చందో లు దేవదాసు, వైకాపా నాయకులు మోపిదేవి రాజీవ్, కొలగాని శ్రీనివాసరావు, నిజాంపట్నం కోటేశ్వరరావు, మండలంలోని ఆయా గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్ ను గెలిపించండి: గడ్డం బాపిరాజు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం కోన చాంబర్స్ నందు ఇంటలెక్చువల్ ఫోరం ఫర్ మాదిగ అధ్యక్షులు గడ్డం బాపిరాజు నిర్వహించిన పత్రిక సమావేశంలో బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయుచున్న నందిగం సురేష్ ను బాపట్ల పార్లమెంట్ పరిధిలో ఉన్న సామాజిక వర్గాల ప్రజలు మరియు ముఖ్యంగా మాదిగలు మాదిగ ఉపకులాలు వారందరూ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న నందిగం సురేష్ కు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న తేనేటి కృష్ణ ప్రసాద్ సర్వీసులో ఉన్నప్పుడు దాదాపు 15 సంవత్సరాలు మాదిగ జాతి వారికి ఏనాడు అందుబాటులో లేరని టిడిపి హాయంలో లెదర్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి ఉన్నప్పుడు మలుపు అనే కార్యక్రమం మొదలుపెట్టి ఎందుకని పూర్తి కాకుండానే మిమ్మల్ని అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అసలు మధ్యలోనే పదవి నుంచి ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. ఈ విషయంలో మాదిగ ప్రజలకు చంద్రబాబు నాయుడు కృష్ణ ప్రసాద్ సమాధానం చెప్పాల్సిందిగా డిమాండ్ చేశారు. లిప్



క్యాప్ ఎండిగా తొలగించడం అంటే మాదిగలను అవమానించినట్లు కాదా అని ప్రశ్నించారు. తేనేటి కృష్ణ ప్రసాదం బిజెపి ప్రతినిధిగా తెలంగాణలో ఉన్న అతనిని బాపట్ల తీసుకువచ్చి టిడిపి ఎంపీ టికెట్ ఇవ్వడం ఎంతవరకు కరెక్ట్ అనేది ప్రజలందరూ ఆలోచించుకోవాలని కోరారు. బిజెపి టిడిపి జనసేన కూటమి అభ్యర్థన తేనేటి కృష్ణ ప్రసాద్ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని ఏ విధంగా ఓటు అడుగుతారని బాపిరాజు అన్నారు. బాపట్ల వైసిపి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న నందిగామ సురేష్ ను గెలిపించాలని సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి అత్యంత సన్నిహితంగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను ముఖ్యంగా ప్రజలకు అత్యంత సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇన్ఫామ్ ఇంటర్నేషనల్ ప్రతి సంవత్సరం నిర్వహించే కార్యక్రమాలకు హాజరై సామాన్య ప్రజలు గొంతును వినిపిస్తున్నారు అంతేకాకుండా నిరుపేదలకు భరోసానిస్తున్న నందిగామ సురేష్ను గెలిపించాలని కోరారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయం వ్యవస్థ ద్వారా గ్రామాల్లో సమూలంగా అంటరానితనం నిర్మూలించే ప్రయత్నం చేశారు ప్రతి పౌరుడికి గౌరవప్రదమైన జీవనాన్ని అందించే ప్రయత్నం చేస్తున్నారు విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకొచ్చి ఇంగ్లీష్ మీడియం స్కూల్ 17 మెడికల్ కాలేజీలు స్థాపించారు. ప్రతి గ్రామంలో వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ను పెట్టి ప్రతి ఒక్కరికి వైద్యం వందేళ సమూలమైన మార్పులు చేస్తున్నారని ఆ దిశగా అడుగులు వేస్తున్న పార్టీని గెలిపించాలని కోరారు. నూతన ఆంధ్రప్రదేశ్ లో మాదిగ ఎంపీ గా మొదటి అవకాశం వైయస్ జగన్మోహన్ రెడ్డి కల్పించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాపట్ల వైఎస్ఆర్పిపి సీనియర్ నాయకుడు ఇనగలూరి మాల్యాద్రి, ఇంటలెక్చువల్ ఫోరం ఫర్ మాదిగస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మట్ట విద్యార్థి, మంజీరా గలం ఎండి పెనుముచ్చు శేఖర్, యరసాని శ్యాంప్రసాద్, పింగళి విజయ్ కుమార్ పాల్గొన్నారు.



## వెలిగొండ పూర్తి బాధ్యత కూటమి ప్రభుత్వానిదే

**మొదటి పేజీ తరువాయి** నడిపిస్తున్నాం. జనసేన, జన సైనికులు అస్సలు భయపడరు. గత ఐదేళ్లుగా గిద్దలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేసింది అరాచకాలు, అందర్నీ భయపెట్టడమే. గిద్దలూరులో నాకు ఒంటరిగా పోటీ చేసే సత్తా ఉండి కూడా ఐదు కోట్ల ప్రజల భవిష్యత్తు కోసం తగ్గి ఈ నియోజకవర్గాన్ని త్యాగం చేశాం. చంద్రబాబు నాయుడు గారిని అక్రమంగా జైల్లో పెట్టినప్పుడు అంతా బయటికి రావడానికి భయపడుతున్న సమయంలో నేనొక్కడినే వెళ్లి సంఘీభావం తెలిపాను. ఒంటరిగా పోటీ చేసే సత్తా లేక కాదు. ఓటు



చీలకూడదు అన్న మాటకు కట్టుబడి ముందుకు వెళ్లాం. ఇక్కడ పోలీసులు వైసీపీ కార్యకర్తలుగా మారి ప్రజల్ని భయపెడుతున్నారని చెబుతున్నారు. వారిని భయపెడితే ఏం చేస్తాం. ప్రజాస్వామ్యంలో ప్రజలకు రోడ్ల మీదకు వచ్చి నిలబడే ధైర్యం వస్తే ఆ ధైర్యమే జగన్, వైసీపీ నాయకులకు వెన్నులో చలి తెప్పిస్తుంది. వైసీపీ గూండాల నుంచి ఆంధ్రప్రదేశ్ ధైర్యంగా ఉందంటే అది జనసైనికులు ఇచ్చిన గుండె ధైర్యమే.

### తలసేమియా వ్యాధి గ్రస్తులకు రూ.10 వేలు పెన్షన్...

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే మెగా డీఎస్సీ నిర్వహిస్తాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు యువతకు కల్పిస్తాం. నిరుద్యోగులకు రూ. 3 వేల భృతి ఇస్తాం. వృద్ధాప్య పెన్షన్ రూ. 4 వేలు చేస్తాం. దివ్యాంగులకు రూ. 6వేలు, పూర్తిగా కదల్లేని స్థితిలో ఉంటే రూ. 15 వేలు అందిస్తాం. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి రూ. 10 వేలు పెన్షన్ ఇస్తాం. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ అందిస్తాం. ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల హెల్త్ ఇన్సురెన్స్ చేస్తాం. ప్రతి మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లతోపాటు, ఆర్టీసీ ప్రయాణం ఉచితం చేస్తాం. స్కూలుకి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15 వేలు చొప్పున ఎంతమంది స్కూలుకు వెళితే అంతమందికి అందిస్తాం. ప్రతి రైతుకు ఏటా రూ. 20 వేలు ఆర్థిక సాయం చేస్తాం. ప్రతి పౌరుడికి డిజిటల్ హెల్త్ కార్డ్స్ అందిస్తాం. విద్యార్థులకు సకాలంలో ఫీజు రీయంబర్స్మెంట్ చేసే బాధ్యత తీసుకుంటాం. సీపీఎస్ రద్దుకు ఏడాదిలోగా బలమైన పరిష్కారం తీసుకొస్తాం. ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

### వైసీపీలో ఎవ్వరికీ గౌరవం ఉండదు

వైసీపీలో ఎవ్వరికీ గౌరవం ఉండదు. అలా గౌరవం లేకే మాగుంట శ్రీనివాసులు రెడ్డి బయటకు వచ్చారు. ఆయన ప్రజల మనిషి. నేను ఆయన తరపున ఓటు వేయమని అడిగేందుకు వచ్చాను. శ్రీనివాసులు రెడ్డిని గెలిపించండి. గెలిచాక ఒంగోలు పార్లమెంటుతో పాటు గిద్దలూరు అభివృద్ధి బాధ్యత ఆయన తీసుకుంటారు. గిద్దలూరుకి ఆర్టీసీ డిపో సాధిస్తారు. టూరిజం హబ్‌గా మారుస్తారు. ఇక్కడ వలసలు ఆగాలి. అంటే పరిశ్రమలు రావాలి. యువత, ఆడపడుచులు నన్ను నమ్మి మీకు మద్దతు ఇస్తారు. మీరు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించండి. మహిళలకు వారి కాళ్ల మీద నిలబడే శక్తిని ఇవ్వండి. అశోక్ రెడ్డి గారిని అసెంబ్లీకి పంపండి. ఆయనతోపాటు నేను కూడా గిద్దలూరుతోపాటు 175 నియోకవర్గాల బాధ్యత తీసుకుంటాం. అసెంబ్లీలో మీ తరపున గళం విప్పుతాం. మీ భద్రత మా బాధ్యత' అన్నారు. ప్రచారంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి



**మొదటి పేజీ తరువాయి** ఎమ్మెల్యేగా, అదే విధంగా మాగుంట శ్రీనివాసులరెడ్డికి కూడా సైకిల్ గుర్తుపై ఓటేసి ఎంపీగా గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రి శ్రీను, టిడిపి, జనసేన, బిజేపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ అరాచకాలను సాగనివ్వం

**మొదటి పేజీ తరువాయి** కేటాయిస్తామన్నారు. ముస్లింలకు రంజాన్ తోఫా, దుకాన్-మకాన్, దుల్హన్ వంటి పథకాలు అమలు చేయడంతో 50 సంవత్సరాలకే పించన్ అందించే బాధ్యత టిడిపి తీసుకుంటుందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచితంగా ఇసుక ఇస్తామని హామీనిచ్చారు. యువతకు 20 లక్షల ఉపాధి అవకాలు కల్పించడంతో పాటు నెలకు 3 వేల నిరుద్యోగ భృతి కల్పిస్తామన్నారు. ప్రతి రైతుకు ఏటా రూ. 20 వేల ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకుగా నిలబడి ప్రతి నెలా 1వ తేదీ రూ. 4 వేల పించన్‌ను నేరుగా అవ్వాతాతల ఇంటికే పంపే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. ప్రతి ఇంటికి ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తామని చెప్పారు. స్కూల్‌కు వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15 వేలు ఇవ్వడం జరుగుతుం దన్నారు. టిడిపి, జనసేన, బిజేపి కూటమిని తట్టుకొనే శక్తి ఎవరికీ లేదన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వెలుగొండ ప్రాజక్టును పూర్తి చేసి పొదిలి మండలానికి నీరు ఇస్తా మన్నారు. అలాగే మార్కాపురం జిల్లా చేస్తామని హామీనిచ్చారు. మార్కాపురం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పా రు. పొదిలికి అవుటర్ రింగ్‌రోడ్డు, సమ్మర్‌స్టోరేజ్ ట్యాంక్, డ్రైనేజి వ్యవస్థను మెరుగు పరుస్తానన్నారు. సర్వజనుల సంక్షేమమే ఎన్డీఏ కూటమి ధ్యేయమని పేర్కొన్నారు. ఒంగోలు పార్లమెంట్ టిడిపి,జనసేన,బిజేపి కూటమి అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమ, టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ, కందుల విగ్నేష్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, మాజీ జడ్పిటిసి కాటూరి ఎద్దబాబు, మండల టిడిపి అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, కొనకనమిట్ల మండల కన్వీనర్ మోరబోయిన బాబురావుయాదవ్, మాజీ సర్పంచ్ కాటూరి చిన్నబాబు, స్వర్ణ గీత, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం బాష,తెలుగు యువత రాష్ట్రకార్యదర్శి కామసాని రామిరెడ్డి, గొట్లగట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్,మాజీ ఏఎంసి ఛైర్మన్ చప్పిడి రామలింగయ్య, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, జిల్లా లీగల్ సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్,టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ పప్పుగౌస్, జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపిటిసిలు డాక్టర్ ఇమాంసాహెబ్, గాలిముట్టి నరసింహావు, మాజీ శివాలయం ఛైర్మన్ సామంతపూడి నాగ్వేరరావు,మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు, మావిళ్లపల్ల వంటేవ్వర్లు,తాతిరెడ్డి వెంకట్వేరరెడ్డి,మహిళా నాయకురాలు షేక్ షహనాజ్‌బేగం,షేక్ మహరున్నీసాబేగం, సోమిశెట్టి శ్రీదేవి,రాష్ట్ర రైతు సంఘం నాయకులు సానికొమ్మ వెంకటేశ్వరరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ షక్ జిలానీబాష, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతి షేక్ యాసిన్,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున,సన్నెబోయిన సుబ్బారావుయాదవ్,పులి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.









## Format C-1

Declaration about criminal cases

*(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)*

Name and address of candidate: **DAMACHARLA JANARDHANA RAO,**

Name of political party : **TELUGUDESAM PARTY (TDP)**

*( Independent candidates should write "Independent" here)*

Name of Election : **ELECTION TO THE LEGISLATIVE ASSEMBLY OF ANDHRA PRADESH 2024.**

Name of Constituency : **108 - ONGOLE.**

I **DAMACHARLA JANARDHANA RAO**, a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A)** Pending criminal cases

| Sl.No. | Name of Court | Case No. And dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Not Applicable | FIR No 287/2023,Dated 11/09/2023 Ongole I Town PS | Case is under investigation (charge sheet not filed) for examination of some more witnesses | 143, 353, r/w 149 IPC Obstruction of official duties of public servant |
| 2. | Not Applicable | FIR No 334/2023, Dated 17/10/2023 Ongole I Town PS | Case is under investigation (charge sheet not filed) for examination of some more witnesses | 188, 341, r/w 34 IPC Unlawful assembly |
| 3. | CC 47/2024 of II AJFCM Ongole | FIR No 38/2023, Dated 13/03/2023 Ongole II Town PS | Case was charged on 05-05-2023 and resubmitted on 16-10-2023. | 143, 224, 448, 353, r/w 149 IPC Criminal trespassing and obstruction of official duties of public servant |
| 4. | Not Applicable | FIR No 14/2020, Dated 20/01/2020 Ongole II Town PS | Action dropped on 20-01-2020 | 151 CRPC Participated the Dharna |
| 4. | Not Applicable | FIR No 14/2020, Dated 20/01/2020 Ongole II Town PS | Action dropped on 20-01-2020 | 151 CRPC Participated the Dharna |
| 5. | Not Applicable | FIR No 863/2021, Dated 11/11/2021 Ongole Taluka PS | Case is under investigation (charge sheet not filed) for examination of some more witnesses | 143, 341, 269,270, 188, r/w 34 IPC, Section 3 of APEDC RA 2020, Section 32 of AP Police Act. Unlawful gathering |
| 6. | Not Applicable | FIR No 864/2021, Dated 11/11/2021 Ongole Taluka PS | Case is under investigation (charge sheet not filed) for examination of some more witnesses | 143, 341, 269,270, 188, r/w 34 IPC, Section 3 of APEDC RA 2020, Section 32 of AP Police Act. Unlawful gathering |
| 7. | Not Applicable | FIR No 887/2021, Dated 20/11/2021 Ongole Taluka PS | Case is under investigation (charge sheet not filed) for examination of some more witnesses | 143, 341, 269, 270, 188, r/w 149 IPC Abstraction to public and vehicular traffic |
| 8. | Not Applicable | FIR No 651/2023, Dated 12/09/2023 Ongole Taluka PS | Case is under investigation (charge sheet not filed) for apprehension of the remaining accused. | 341, 353, r/w 149 IPC Unauthorised rally obstructing the traffic and obstruction of public servant to discharging the official duties. |
| 9. | Not Applicable | FIR No 10/2020, Dated 09/01/2020 Ongole Taluka PS | Action Dropped | U/S 151 CRPC Unlawful gathering |
| 10. | Not Applicable | FIR No 807/2021, Dated 20/10/2021 Ongole Taluka PS | Action Dropped | U/S 151 CRPC Unlawful gathering and participated in Bundh |
| 11. | Not Applicable | FIR No 421/2010, Dated 11/12/2010 Ongole Taluka PS | Action Dropped | U/S 151 CRPC Unlawful gathering and participated in Bundh |
| 12. | Not Applicable | FIR No 435/2010, Dated 20/12/2020 Ongole Taluka PS | Action Dropped | U/S 151 CRPC Unlawful gathering and participated in Bundh |
| 13. | Not Applicable | FIR No 324/2018, Dated 05/02/2018 Jagathgiri gutta Telangana | Case in under trail | Sections of 448, 427, 384, 290, 506 of IPC Alleged that cheques were obtained against free will. |
| 14. | Not Applicable | FIR No 127/2012, Dated 22/05/2012 Ongole I Town PS | Case was refer as civil nature wide C.No.59/SDPO/ 2016, on 28-02-2017 | U/S 149, 143, 353, 188 IPC Unlawful Assembly |
| 15. | Not Applicable | FIR No 141/2012, Dated 06/06/2023 Ongole I Town PS | Case was refer as civil nature wide C.No. 297/2016, on 31-05-2016 | U/S 123 (1) RPA – 1951 and 171-E, IPC Violation of RP Act-1951 |
| 16. | Not Applicable | FIR No 4/2010, Dated 04/01/2010 Ongole I Town PS | Case was action dropped on 04-01-2020 | U/S 151 CRPC Participated in protests |
| 17. | Not Applicable | FIR No 19/2022, Dated 28/03/2022 Marripudi PS | Disposed MC No. 39/2022 | U/S 151 CRPC Participated in protests |
| 18. | CC 472/2020 Ist AJCJ Court | Not Applicable | Petition filed and allowed. Sureties not produced for production of sureties at request posted to 19-04-2024 | Sec. 138 of NI Act. Dishonor of Cheque |
| 19. | Not Applicable | FIR No 96/2024, Dated 11/04/2024 Ongole I Town PS | Case is under investigation | 143, 147, 353, 427, 506, 188 r/w 149 IPC, 3 PDPPA Unlawful Assembly and obstructed the lawful duties of the CMO and hospital staff and also damaged the Govt. Properties. |

**(B)** Details about cases of conviction for criminal offences

| Sl.no. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1. | **Not Applicable** | **Not Applicable** | **Not Applicable** |
| 2. | **Not Applicable** | **Not Applicable** | **Not Applicable** |
| 3. | **Not Applicable** | **Not Applicable** | **Not Applicable** |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the lection concerned in place of name of constituency

**SD/- (DAMACHARLA JANARDHANA RAO), 108-ONGOLE ASSEMBLY CONSTITUENCY**

## ప్రతి స్కానింగ్ సెంటర్ పై హెచ్చరికలు జారీ చేసిన డిఎంహెచ్ఓ డాక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం నందు గల ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లను బాపట్ల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది అల్ట్రా సౌండ్ పరీక్షా కేంద్రాలను పరిశీలించి యాజమాన్యమునకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్ విజయమ్మ మాట్లాడుతూ పి సి పి ఎన్ డి టి యాక్ట్ ప్రకారం ప్రతి స్కానింగ్ సెంటర్ నందు నిబంధనలు తప్పక పాటించాలని ఐదు సంవత్సరములకు ఒకసారి తప్పకరెన్యువల్ చేయించాలని ప్రతి స్కాన్ సెంటర్ నందు రికార్డులు తప్పనిసరిగా సక్రమంగా ఉండేలా చూడాలని చట్ట వ్యతిరేకంగా లింగ నిర్ధారణ పరీక్షలకు ఎవరైనా పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కోర్ విరామ బైబిల్ తరగతులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం టీచర్స్ కాలనీ నందు రక్షణ సైన్యము విద్యానగర్ కోర్ నందు 01-05-24 నుండి03-05-2024 వరకు మూడు రోజులు విరామ కాల బైబుల్ తరగతులు నిర్వహించారు. ఈ తరగతిలో 100 మంది చిన్న పిల్లలు , యవ్వనస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాటలు,బైబిల్ కథలు పిల్లలకు నేర్పించినారు. శుక్రవారం పప్పెట్ షో కార్యక్రమం నిర్వహించారు. లెఫ్టినెంట్ కర్నాల్ కె. ధన కుమార్ మాట్లాడుతూ బాలుడు నడవవలసిన త్రోవను వారికి నేర్పుము వాడు పెద్దవాడైనను దాని నుండి తొలగిపోడు అనే అంశం మీద చక్కని సందేశాన్ని ఇచ్చారు. పాల్గొన్న చిన్నపిల్లలకు ప్రతివారికి బహుమతులు అందజేయడం జరిగనది.ఈ కార్యక్రమంలో మేజర్ డి.యోబు,జ్యోతి, జి.ఎ. మణిభూషణ్,కుమార్, .బి. షమీర్ చంద్ర,రాజీవ్ చక్రవర్తి,కరుణాకర్,ప్రత్యూష, మల్లెల విద్యా రాణి, కోండ్రు అరుణ,పసుమర్తి సౌజన్య, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

## సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి



పామూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెట్టాలంటే ఈనెల 13న జరుగు ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని మాజీ జడ్పీటిసి బొల్లా మహాలక్ష్మి అన్నారు. ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపుమేరకు టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రవేశ పెట్టబోయే సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొల్లా మహాలక్ష్మి మాట్లాడుతూ ఐదేళ్ల వైకాపా పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిందని రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కొంజేటి సుభాషిని, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు), సయ్యద్ అమీర్ బాబు, బత్తుల సత్యం, కోన చెన్నయ్య, దేవరపు రమణమ్మ, పువ్వాడి నాగమణి, గుంటుపల్లి సుజాత, దేవరపు నందిని, షేక్ ఖాజా రంతుల్లా, రహీమున్ని తదితరులు పాల్గొన్నారు.

# చుండూరు మండలంలో ఆనందబాబు విస్తృత పర్యటన



చుండూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గం చుండూరు మండలం ఆలపాడు, కారుమూరివారిపాలెం,చినగాదెలవర్రు,బాబు జగజ్జీవన్ రామ్ కాలనీ, చినపరిమి గ్రామాల లో మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు,వేమూరు నియోజకవర్గ కూటమి బలపరిచిన అభ్యర్థి నక్కా ఆనందబాబు ఎన్నికల ప్రచారం శుక్రవారం నాలుగు గ్రామాలలో కోలాహాలంగా జరిగింది. భారీ జనసందోహం మధ్య చుండూరు మండలంలోని నాలుగు గ్రామాల లో అడుగ డుగునా ఆనంద బాబుకు జనం నీరా జనాలు, మహిళా మణులు హారతుల తో,పార్టీ అభిమానులు గజమాలతో సత్కరించి,నాలుగు గ్రామాల ప్రజలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ,నేను వేమూరు నియోజకవర్గం లో 3 సార్లు పోటీ చేసి,రెండు సార్లు గెలుపొందాను. ఇప్పుడు 4 వ సారి మీ ముందు కు వచ్చాను.నా మీద 3 సార్లు పోటీ చేసిన వ్యక్తి 6 నెలల క్రితం నియోజకవర్గం వదలి పారిపోయాడన్నారు.మీరు గమనించండి ఎక్కడ నుండో వచ్చిన వ్యక్తి ని ఇక్కడ పోటీ కి పెట్టారు.నేను ఎప్పటికి మీ వాడిని మీ మధ్య వుండే వ్యక్తి ని,అంతా బాగుంటే 5 వ సారి కూడా వేమూరు నియోజకవర్గం నుండే పోటీ చేస్తానన్నారు.అధికారం లో ఉన్న జగన్ మోహన్ రెడ్డి చేతగాని తనంతో పెన్షన్ లు ఇవ్వలేక చంద్రబాబు నాయుడు మీద నెపంవేసి మాట్లాడుతున్నాడన్నారు. సచివాలయం సిబ్బంది 11 మంది వుంటారు.ఒక్కో గ్రామంలో 300 నుంచి 400 పెన్షన్ దారులు ఉంటారని.వారికి సచివాలయం సిబ్బంది చేత ఇప్పించలేడా? అని ఆనందబాబు ప్రశ్నించారు. ఈ గ్రామాల లో నేను వున్నప్పుడు చేసిన అభివృద్ధి తప్పితే కొత్త గా చేసింది ఏమి లేదు.మిగిలిపోయిన పనుల ను అధికారం లోకి వచ్చిన 3 నెలల లోపు పూర్తి చేస్తానని తెలిపారు.మన జిల్లా లో ఏర్పాటు చేసిన రాజధానిని నాశనం చేసాడని.చదువుకున్న పిల్లలు చెప్పండి మీకు పరీక్షల లో ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏది అంటే మీరు వ్రాయగలరా? అని ఆనందబాబు అన్నారు. పెన్షన్ ను రూ 3 వేలు చేస్తానని చెప్పి విడతల వారి గా పెంచడానికి 4 సంవత్సరాలు పట్టిందని. ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే రూ 4 వేలు పెన్షన్ పెంచి ఇంటి వద్దకే పెన్షన్ ఇస్తామన్నారు. బీసీలకు 50 సంవత్సరాల కు పెన్షన్ అందిస్తామని ఆనంద బాబు తెలిపారు. దళితులకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను కాలరాశాడన్నారు. అంబేద్కర్ విదేశీ విద్య పేరు తీసివేసి జగన్ పేరు పెట్టుకున్నాడన్నారు. దళితుల కోసం ప్రవేశపెట్టిన 27 పథకాల ను రద్దు చేసాడన్నారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది కి అమ్మ ఒడి ఇస్తానని చెప్పి ఇంట్లో ఒక్కరికే ఇచ్చాడన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన పిదప ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతూ ఉంటే అంతమందికి రూ 15 వేలు అందిస్తామన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా మాతో కలిశారని,రాబోయే రోజుల్లో ఉమ్మడి కార్యాచరణ తో పరిపాలన సాగిస్తామన్నారు. మే 13 వ తేది న జరుగు ఎన్నికల లో సైకిల్ గుర్తు పై ఓటు వేసి నన్ను, బాపట్ల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తెన్నేటి కృష్ణ ప్రసాద్ ను అఖండ విజయం చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమం లో వేమూరు నియోజ కవర్గం జనసేన సమన్వయకర్త ఊసా రాజేష్, చుండూరు మండల గ్రామాలలోని తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చెవిరెడ్డి, అన్నాలను గెలిపించాలని ఆర్యవైశ్య మిత్రుల ప్రచారం



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని 68వ బూత్‌లో ప్రచార కార్యక్రమంలో పాల్గొని వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గెలుపుకొరకు గడపగడప తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ.త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి అన్నా వెంకట రాంబాబుకు తమ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ప్రతి గడపగడపకు తిరిగి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టినటువంటి సంక్షేమ పథకాలు వివరిస్తూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరల వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలియచేశారు. ప్రతి ఒక్కరూ ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికలలో మార్కాపురం నియోజకవర్గ వైకాపా అభ్యర్థి గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబును, ఒంగోలు పార్లమెంటు వైకాపా అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను ఫ్యాన్ గుర్తుపై వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీ కృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఇంచార్జీలు, ఆర్య వైశ్య ముఖ్యనాయకులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అఖిల్ కుమార్ అంజన్‌కు నివాళులు



పామూరు, మేజర్‌న్యూస్: ఏఐకేఎస్ జాతీయ కార్యదర్శి సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు అతుల్ కుమార్ అంజన్ మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ అన్నారు. అంజన్ మృతి చెందారన్న విషయం తెలుసుకున్న సిపిఐ నేతలు శుక్రవారం గుజ్జుల ఎలమందారెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో అంజన్ పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోతల ప్రభాకర్ మాట్లాడుతూ అతుల్ కుమార్ అంజన్ లక్నో యూనివర్సిటీ చైర్మెన్‌గా, ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులుగా చాలా కాలం పని చేశారని జాతీయస్థాయిలో రైతాంగ ఉద్యమాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ కార్యదర్శిగా రైతాంగ సమస్యల మీద అనేక ఉద్యమాలు పోరాటాలు చేసిన చరిత్ర ఆయనకు ఉందన్నారు. ఆయన మరణం కమ్యూనిస్టు పార్టీకి రైతాంగ ఉద్యమానికి తీరనిలోటని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో రైతు సంఘం జిల్లా నాయకులు రఘునాథరెడ్డి, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, సిపిఐ నాయకులు మహేష్, ప్రసాదు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నారాయణ, సౌకతాళి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బోయిన మాలకొండయ్య అకాలమరణం బాధాకరం



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సీ.ఎస్.పురం పట్టణానికి చెందిన ప్రముఖులు రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ బోయిన మాలకొండయ్య అకాలమరణం బాధాకరమని కనిగిరి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకులు కదిరి బాబురావు అన్నారు. గురువారం రాత్రి బోయిన మాలకొండయ్య ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న కదిరి బాబురావు శుక్రవారం సీఎస్ పురంలోని వారి నివాసగృహానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాలకొండయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ మాలకొండయ్య ఆర్టీసీ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న సమయంలో తాను ఎక్కడ కనిపించినా బాబన్నా అంటూ బస్సుఅపి ఆప్యాయంగా పలకరించి మాట్లాడేవాడని మంచిమిత్రున్ని కోల్పోయినట్లు ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు వెంట పలువురు నాయ కులు, ప్రముఖులు ఉన్నారు.

## కాంగ్రెస్ వీడి టీడీపీలో చేరిక



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకుడు, జిల్లా మైనార్టీ సెల్ నాయకుడు, రెబల్ అభ్యర్థి నామినేషన్ తిరస్కరణతో వచ్చి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా పటాన్ రాజేష్ మాట్లాడుతూ టీడీపీ విధివిధానాలు నచ్చి సంకీర్ణంతోనే అభివృద్ధి సాధ్యమని పఠాన్ రాజేష్ ఖాన్, ఎస్ కె తాజుద్దీన్, షేక్ రసూల్, ఎస్ కె తాజుద్దీన్ లు టీడీపి పార్టీలో చేరుతున్నా మని తెలిపారు. బాపట్ల నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు వారికి పార్టీ కండువాను వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

## చంద్రబాబు సభను విజయవంతం చేయండి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచార సభ శనివారం ఉదయం 9గంటలకు జరుగుతుందని ఈ కార్యక్రమానికి అత్యధికంగా ప్రజలు తరలిరావాలని జిల్లా తెలుగు యువత నాయకులు, కృష్ణ పోర్ట్ కాంటే యేనర్, టెర్మినల్ అధ్యక్షులు బేతపూడి రామారావు కోరారు. దర్శి ఎన్.డీ.ఎ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఒంగోలు యంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాస రెడ్డి, గెలుపు కోసం చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంను ఏర్పాటు చేసారని తెలిపారు. టిడిపి, బి.జె.పి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అనుబంధ కమిటీల నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని బేతపూడి రామారావు కోరారు.

## రెండు ప్రాణాలను కాపాడిన మీడియా మిత్రుడు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో అత్యవసర పరిస్థితిలో ఓ గర్భిణీ మహిళకు రక్తం అవసరం కాగా మేమున్నాం సేవాసమితి అధ్యక్షులు చల్లా అశోక్ రెడ్డిని సంప్రదించగా మేమున్నాం సేవాసమితి ద్వారా విషయం తెలుసుకొని అర్ధరాత్రి సమయంలో రక్త దానం చేసి రెండు నిండు ప్రాణాలను రిపోర్టర్ నాయబ్ రసూల్ కాపాడాడు. ఈ సందర్భంగా రక్తదాత నాయబ్ రసూల్‌ని మేమున్నాం సేవాసమితి అధ్యక్షులు చల్లా అశోక్ రెడ్డిని పేషంట్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆనంద్ బాబు,కృష్ణ ప్రసాద్ ల విజయం కోరుతూ ఇంటింటి ప్రచారం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు మండలం, చావలి గ్రామం లో శుక్రవారం 119 బూత్ పరిధిలో సూపర్ 6 కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి తిరిగి మేనిఫెస్టో ను వివరించడం జరిగింది.ప్రతి ఇంటి వద్ద మహిళలకు మేనిఫెస్టో వివరాలను బూత్ కన్వీనర్ లంకోజి మల్లేశ్వరరావు వివరించారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం,జనసేన నాయకులు పాల్గొన్నారు.గోపాలం త్రినాథ్, లంకోజి మల్లేశ్వర రావు,వెలివెల ఉపేంద్ర,లంకోజి శ్రీనివాసరావు (శ్రీను),దాసరి శ్రీను,గోపాలం వంశీ, గాజుల అంజయ్య, డాక్టర్ సుబ్బారావు,సాయి కృష్ణ,చిన్న రెడ్డియ్య,రాజకుమార్, తోట వెంకట సుబ్బారావు(వెంకట సుబ్బయ్య)తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వం పై ప్రతిపక్షాల దుష్ప్రచారం: వరికూటి అశోక్ బాబు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ల్యాండ్ టైటిల్ యాక్ట్ చట్టంపై ప్రతిపక్ష పార్టీలు లేని పోని రాద్ధాంతం చేస్తూ వైసిపి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాయని వేమూరు నియోజక వర్గం వైసీపీ అభ్యర్థి వరికూటి అశోక్ బాబు విమర్శించారు.శుక్రవారం పార్టీ కార్యా లయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కొత్తగా వచ్చిన ల్యాండ్ టైటిల్ ఆక్ట్ చట్టం ద్వారా భూములు లాగేసుకుంటున్నాడు, ఆయన ఫోటోలు పెట్టుకుంటున్నాడు అంటూ లేనిపోని దుష్ప్రచారాలు చేస్తున్నాయన్నారు.ఇంతవరకు జగన్మోహన్ రెడ్డి ఎవరి భూములు లాక్కున్నారు,ఎవరికి అన్యాయం జరిగిందో చెప్పాలన్నారు.కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని రాష్ట్రాల్లో ల్యాండ్ టైటిల్ యాక్ట్ అమలు జరుగుతున్న విషయాన్ని గుర్తు చేశారు.కేవలం ఎన్నికల, రాజకీయాల కోసమే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పై చంద్రబాబు నాయుడు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదలపక్షంగా పనిచేస్తుందన్నారు.చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా 14 సంవత్సరాల కాలంలో పేదలకు ఒక్క సెంటు భూమైన ఇచ్చారా అని ప్రశ్నించారు.జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 35 లక్షల మంది పేదలకు నివేశన స్థలాలు ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి దన్నారు.పేదలకు భూములు పంచే జగన్ మోహన రెడ్డిని పట్టుకుని భూములు లాక్కుంటున్నారని ఆరోపణలు చేయటం ఎంతవరకు సమంజసమ ని అన్నారు.రాష్ట్ర ప్రజలు వీటన్నిటిని గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు,మిత్రపక్షాలకు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

# సంక్షేమ పథకాల సారథి జగన్మోహన్ రెడ్డి: అశోక్ బాబు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: దేశంలోనే ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని వైసీపీ అభ్యర్థి వరికూటి అశోక్ బాబు తెలియజేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం వెల్లబా డు,కాకర్ల మూడి,గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల సృష్టికర్త జగన్మోహన్ రెడ్డి అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్ర రాష్ట్రంలో పేద వర్గాల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలు అందిస్తు న్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి పేదల పక్షాన ఉండటం ప్రతిపక్షాలకు ఇష్టం లేక అనేక రాద్ధాంతాలు చేస్తూ సం క్షేమ పథకాలను ఆపించాలనే ప్రయత్నాలు చేస్తున్నాయ న్నారు. వృద్ధులకు ఇచ్చే పెన్షన్ సైతం చంద్రబాబు నాయుడు అండ్ కో నిలుపుదల చేయటం మూలంగా వృద్ధులు పడే బాధ వర్ణనాతీతమ న్నారు.జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసుకోలే కపోతే పేదలకంద వలసిన సంక్షేమ పథకాలన్నీ నిలిచి పోతాయని ప్రతి ఒక్కరూ గుర్తెరిగి జగన్మోహన్ రెడ్డి మళ్ళీ తిరిగి ముఖ్యమంత్రి ని చేసుకునే విధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఆయనతో పాటు ఎంపీపీ యెల్లమాటి మోహనరావు,సర్పంచులు యల్లమాటి బుల్లియ్య,కెప్టెన్ శీను, మండల పార్టీ అధ్యక్షులు బొల్లిముంత ఏడుకొండలు,బొల్లి ముంత వెంకటేశ్వరరావు,గాజుల భానుప్రకాష్,గోపాలం రాము, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ ఆర్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా యన్నం సురేష్



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామానికి చెందిన దళిత నాయకులు,నంది అవార్డు గ్రహీత యన్నం సురేష్‌ను షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం ఆంధ్ర రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా,ఉమ్మడి గుంటూరు జిల్లా ఇన్చార్జిగా నియమించి నియమాక పత్రాన్ని జనరల్ సెక్రటరీ రమేష్ చేతుల మీదుగా శుక్రవారం విజయవాడ ఎస్సీ ఆర్ పి ఎస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో అందజేశారు.ఈ సందర్భంగా యన్నం సురేష్ మాట్లాడుతూ నన్ను నియమించటం చాలా సంతోషం గా ఉన్నప్పటికీ నాపై రాష్ట్ర కమిటీ వాళ్లు మరింత బాధ్యతను పెంచినారు రాష్ట్ర కమిటీ వాళ్లు నా మీద ఉంచినటువంటి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతగా ఈ పదవిని నిర్వర్తిస్తానని తెలిపారు.నన్ను ఎస్ సి ఆర్ పి ఎస్ ఆంధ్ర రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించినటువంటి రాష్ట్ర అధ్యక్షుడు యర్రగుడి చంద్రబాబుకు జనరల్ సెక్రటరీ కురేటి రమేష్ కు ధన్యవాదాలు తెలియజేశారు. యన్నం సురేష్ ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించటం పట్ల కంభం సురేష్, కనపర్తి వినోద్, కంచర్ల సుమంత్,కనపర్తి రత్నకుమార్,దోవ మంగేశ్వరరావు,పెనుమాక ప్రభాకర్ చేబ్రోలు కోటేశ్వరరావు, వాగోలు చిట్టిబాబు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు. భట్టిప్రోలు లో యన్నం సురేష్ విలేకరులతో మాట్లాడుతూ అనునిత్యం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కొరకు నిరంతరం పనిచేస్తానని మరి ముఖ్యంగా వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలు,మండల పరి ధిలో గత రెండు నెలల నుండి కోడిపం దాలు, జూదం,మద్యం బెల్ట్ షాపులు, అధికారుల అండదండలతో జరుగుతు న్నాయి. ఇలా జరగటం వలన మధ్య తరగతి బహుజన కుటుంబాలు చెడు వ్యసనాలకు బానిసలై మధ్యతరగతి కుటుంబాలు చిన్నాభిన్నమైపోతున్నా యని,యువత భవిష్యత్తు పాడైపోతుం దని, ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపైన ఎస్ సి ఆర్ పి ఎస్ తరపున పూర్తి బాధ్యత తీసుకుని ఉద్యమించటం జరుగు తుందని ఈ సందర్భంగా తెలిపారు.ఐసిడిఎస్ అమర్తలూరు ప్రాజెక్టు పరిధిలో కొన్ని సమస్యలు మా దృష్టికి వచ్చాయి అంగన్వాడి సెంటర్లో ఎక్కడ చూసినా ఎస్సీ ఎస్టీ బీసీలు ఉన్న ఏరియాల్లో ఎక్కువ మంది పిల్లలు ఉండటం జరుగుతోంది అయినప్పటికీ ఎస్సీ ఎస్టీ అంగన్వాడీ కార్య కర్తలు ఆయాల పట్ల అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులు ఎస్సీ ఎస్టీ అంగన్వాడీ కార్యకర్తలు ఆయాల ను వేధింపులకు గురి చేయటం జరుగుతుందని ఇప్పటికే మా దృష్టికి వచ్చిందన్నారు.ఓసి ఏరియాలో ఉన్న అంగన్వాడి సెంటర్లలో పిల్లలు లేకపోయినప్పటికీ కూడా వాళ్ళని వె నకేసుకొచ్చి ఎస్సీ ఎస్టీల పట్ల దురుసుగా మాట్లాడటం జరుగుతుందని దీని మీద కూడా అతి త్వరలో ఒక కార్య చరణ రూపొందించి ఎస్సీ ఎస్టీ అంగన్వాడి ఆయాలు టీచ ర్లకు ఎస్ సి ఆర్ పి ఎస్ నిరంతరం అండగా ఉంటుందని ఆయన తెలిపారు.

## తూర్పు పాలెం లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం తూర్పుపాలెం గ్రామంలో ఇం టింటికి ప్రచారాన్ని వేమూరు నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బూరగ సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామ శివారు తూర్పుపాలెం లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బూరగ సుబ్బారావు కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఇంటికి తిరిగి కాంగ్రెస్ రూపొందించిన మేనిఫెస్టో కరపత్రాలను కార్యకర్తల ద్వారా అందించి,ఆకుటుంబ సభ్యులకు వివరించారు. సుబ్బారావు మాట్లాడుతూ ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ ల నాయకత్వంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం పేద వర్గాలకు అనేక సంక్షేమ ఫలాలు అందించింది అన్నారు.కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే పేద వర్గాలకు అనేక పథకాలు రూపొందించి,రైతన్నలకు కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నిజాంపట్నం ఏడుకొండలు, సిపిఎంనాయకులుమురుగుడు సత్యనారాయణ, టి కృష్ణమోహన్,సిపిఐ నాయకులు గొట్టుముక్కల బాలాజీ, మండల,గ్రామ నాయకులుపాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయం కోరుతూ ఇంటింటి ప్రచారం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామం లో శుక్రవారం 221బూత్ పరిధిలో సూపర్ 6 కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి తిరిగి మేనిఫెస్టో ను వివరించడం జరిగింది. ప్రతి ఇంటి వద్ద మహిళలకు మేనిఫెస్టో వివరాలను బూత్ కన్వీనర్ డొక్కు శ్రీనివాసరావు వివరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం,జనసేన నాయకులు పాల్గొన్నారు.ప్రచారంలో పసుపులేటి శ్రీనివాస రావు, మద్దుల గోవిందరాజులు,మద్దుల సుబ్బారావు, డొక్కు శివప్రసాద్, సోమేశ్వరరావు, సారథి,గొట్టుముక్కల కృష్ణంశి,బషీర్,కే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పేస్‌లో ఘనంగా ద్వితీయ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ద్వితీయ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్, డాక్టర్ అగస్టస్ అజ్రయ్య ( డైరెక్టర్ హెచ్ఆర్, కిన్‌డ్రిల్), ఆనాల పద్మనాభ (కన్సల్టెంట్ డైరెక్టర్ యంసి కిన్సే/ యుఎఇ) హాజరైనారు. ఈ కార్యక్రమంలో ముందుగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ అతిథులకు పుష్పగుచ్ఛాలు, పూలమాల, జ్ఞాపికలతో సత్కరించి సభకు పరిచయం చేశారు. పరీక్షా నియంత్రణాధికారి జి.ఇ.బాబు అధ్యాపకులను, తల్లిదండ్రులను, పట్టభద్రులందరికీ స్వాగతం పలికి సభను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల నిబద్ధత విలువలను పాటించారని అలాగే కళాశాల నుండి గ్రాడ్యుయేట్స్ అయినా ప్రతి ఒక్కరిని అభినందించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ అగస్టస్ అజ్రయ్య మాట్లాడుతూ యువ ఇంజనీర్లు సరైన కెరీర్‌ని ఎంచుకొని అందుకు తగిన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలియజేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ శ్రీ మద్దిశెట్టి శ్రీధర్ గారు మాట్లాడుతూ మా కళాశాలలో నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యతోపాటు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్య శిక్షణను మొదటి సంవత్సరం నుండే కల్పిస్తున్నారని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి మాట్లాడుతూ పట్టభద్రులందరినీ అభినందిస్తూ మీ తెలివితేటలు విద్యా సమాజానికి, దేశ అభివృద్ధికి ఉపయోగపడాలని తెలియజేశారు.కళాశాల పరీక్షా నియంత్రణాధికారి జి.ఇ.బాబు మాట్లాడుతూ 2024 అకాడమిక్ ఇయర్లో ఫైనల్ ఇయర్ చదివి ఉత్తీర్ణులైన కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఐటి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ బ్లాక్ చైన్ టెక్నాలజీ, మెకానికల్ , సివిల్ , అలాగే మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, మాస్టర్ ఆఫ్ టెక్నాలజి సహా వివిధ శాఖలకు చెందిన 1040 మంది బిటెక్, ఎంటెక్ విద్యార్థులకు అందరికీ డిగ్రీ పట్టాలను అందజేయడం సంతోషంగా ఉన్నదని హర్షం వ్యక్తం చేశారు. కళాశాల డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కె.రూప అకేష్ మాట్లాడుతూ కాలేజ్ ప్లేస్మెంట్ సెల్ ద్వారా 23 ప్రసిద్ధ సంస్థలలో అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లలో 65శాతం మంది ఉన్నత ఉద్యోగాలను సాధించారని హర్షం వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం విద్యార్థులు సాఫ్ట్వేర్ ఉద్యోగాలకు సమానంగా కోరు కంపెనీలో ఉద్యోగాలు సాధించడం చాలా ఆనందంగా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, బిటెక్, యంటెక్, యంబిఎ 2020, 2021 అడ్మిషన్ బ్యాచ్‌ల విద్యార్థులు పాల్గొని ద్వితీయ గ్రాడ్యుయేషన్ డే ని ఘనంగా విజయవంతం చేశారు.

## జగన్ ను నమ్ముకుంటే భవిష్యత్తు ఉండదు

### - ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, మేజర్ న్యూస్ : జగన్ ను నమ్ముకుంటే భవిష్యత్తు ఉండదు, ఈ ఐదేళ్లలో గ్రామాలు ఏమి అభివృద్ధి చెందాయో మీరే గమనించండి, ప్రతి వ్యవస్థను నాశనం చేసిన దుర్మార్గుడు జగన్. మళ్లీ ఇలాంటి పరిస్థితులు రావద్దని భావిస్తే ఈసారి ఎన్ డి ఏ కూటమికి మద్దతు ఇవ్వాలి అని



ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.గురువారం రాత్రి గుడ్లూరు ఎస్సీ కాలనీ, అడివిరాజుపాలెం, అమ్మవారిపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి నాగేశ్వరరావు పాల్గొన్నారు. అయన మాట్లాడుతూ వైసిపి ఎంపీ అభ్యర్థి ఆర్థిక నేరస్థుడు. ఎమ్మెల్యే అభ్యర్థి మధుసూదన్ కనిగిరి ఎమ్మెల్యేగా ఎన్నో దారుణాలు చేసి ఇక్కడికి వచ్చాడు. వీళ్ళిద్దరూ ఎన్నికల తర్వాత ఎక్కడుంటారో తెలియదు. వాళ్లకు ఓటు వేసినా ఉపయోగ ఉండదు. ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థినైన తనకు ఆశీర్వచనాలు అందించాలని కోరుతూ... వేమిరెడ్డి గారి సహకారంతో కందుకూరు నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. అమ్మవారిపాలెం గ్రామంలో నాగేశ్వరరావు సమక్షంలో ప్రముఖ వైసిపి నాయకుడు బిజ్జం చంద్రశేఖర్ రెడ్డి, ఇంకా పలు కుటుంబాలుటీడీపీ లో చేరాయి. కార్యక్రమంలో గుడ్లూరు మండలపార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ప్రచారంలో... నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మద్దసాని కృష్ణ, పార్టీ నాయకులు బొజ్జాల వేణు, గుండ్లపల్లి వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య, అక్కిలిగుంట ఒరయ్య, ఆశీర్వాదం, ప్రకాశం, గుండెమడుగుల స్టీఫెన్, మాజీ ఎంపీపీ కావలి ఏసుదాసు, టిడిపి-జనసేన-బిజెపి నాయకులు, పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

### - టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎరిక్షన్ బాబు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి సంక్షేమము అనే పథకాల ద్వారా అమలు చేయాలంటే తెలుగుదేశం పార్టీ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు



అన్నారు. త్రిపురాంతకం మండలం రామసముద్రం మిట్టపాలెం గ్రామాల్లో బాబుసూపర్ సిక్స్ కార్యక్రమంలో భాగంగా ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మన్నే రవీంద్ర, త్రిపురాంతకం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల వలరాజు యాదవ్, రామసముద్రం గ్రామ సీనియర్ నాయకులు మల్లెల అల్లురా రెడ్డి, మిట్టపాలెం మాజీసర్పంచ్ ఊట్ల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఆళ్ల నాసరరెడ్డి, విశ్వనాధపురం మాజీ సర్పంచ్ ఏడుకొండలు,



మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఎరిక్షన్ బాబు డాక్టర్ మన్నే రవీందర్‌ల వెంట గ్రామాల్లోని ప్రతి ఇంటికి తిరుగుతూ ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి నైనా తనకు, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డికి తెలుగుదేశం పార్టీ తరపున సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండమైన మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి చంద్రబాబునాయుడు సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు మంచి పాలన లభిస్తుందని ఎరిక్షన్ బాబు అన్నారు.

# సైకో పరిపాలనకు రోజులు దగ్గరపడ్డాయి

### - టిడిపిలోకి 150 కుటుంబాలు చేరికలు - టిడిపి విజయం తథ్యం : దామచర్ల సత్య

జరుగమల్లి, మేజర్‌న్యూస్: 2019లో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి మభ్యపెట్టి అధికారం వచ్చిన తర్వాత ప్రజలను రక్త మాసాలు తిన్న పార్టీ సైకో పార్టీ అని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయ నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పేర్కొన్నారు. శుక్రవారం జరుగుమల్లి మండలం మండల కేంద్రమైన జరుగుమల్లిలో హరిజనవాడలో 125 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి టిడిపిలోకి చేరారు. అదే క్రమంగా నర్సింగోలు గ్రామంలో మరో 25 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమం మండల తెలుగుదేశం పార్టీ రవీంద్రబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు వరుసగా నిన్న కే.బిట్రగుంటలో 25 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారని మళ్ళీ ఈరోజు జరుగు మళ్లీ నర్సింగ్ హెూం గ్రామంలో 150 కుటుంబాలు చేరినట్టు దామచర్ల సత్య తెలిపారు సైకో పరిపాలన అయిపోయింది ఇంకా రాజ్యం చంద్రన్న రాజ్యం పేదరికం నిర్మూల కోసం తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని ఇంకా ఎన్నికల ముందు



ఇంకా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నుంచి ప్రజలు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్టు తమకు సమాచారాలు కూడా అందుతున్నాయని ఈ సందర్భంగా దామచర్ల సత్య పిలుపునిచ్చారు అయితే ప్రజలు సైకో పరిపాలనకు చర్మ గీతం పాడెందుకు రోజులు దగ్గరపడ్డాయని మరోసారి గుర్తు చేశారు ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన సైకో పరిపాలకు ప్రజలు తగిన గుణపాఠం 2024లో జరిగే ఎన్నికల్లో బుద్ధి చెబుతారని దామజల సత్య ఈ సందర్భంగా పేర్కొన్నారు. అయితే ఈసారి తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయటం ఖాయమంటూ మరోసారి గుర్తు చేశారు. అయితే కొండేపి నియోజవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా ప్రస్తుతం శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి ఒంగోలు టిడిపి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డిని సైకిల్ గుర్తుకు ఓటు వేసి ప్రజలు అత్యధిక మెజారిటీ గెలిపించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలకు భరోసా కల్పించారు. తెలుగుదేశం పార్టీలో ఎంతమంది వచ్చినా ఆహ్వానిస్తామని మరోసారి గుర్తు చేశారు.

## కందుకూరులో వైసీపీ కి వరుస షాక్ లు

### - తెలుగుదేశం గూటికి వైసిపి కీలక నేత గ్యాస్ కొండయ్య, మరికొందరు

### - వేమిరెడ్డి, ఇంటూరి సమక్షంలో పార్టీలో చేరిక

కందుకూరు, మేజర్ న్యూస్ :ఎన్నికలు దగ్గరకు వచ్చేకొద్ది, కందుకూరులో వైసీపీకి షాక్ లు మీద షాక్ లు తగులుతున్నాయి. ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ వైఖరి నచ్చక, వైసిపి అధికార పార్టీ కీలక నేతలు తెలుగుదేశం గూటికి చేరుతున్నారు. తాజాగా కందుకూరు పట్టణానికి



చెందిన వైసిపి రాష్ట్ర నాయకులు కొల్లూరి కొండయ్య (గ్యాస్ కొండయ్య), పట్టణ యూత్ అధ్యక్షుడు వాకా రాజారెడ్డి, మాజీ కౌన్సిలర్ పొడపాటి నాగేశ్వరరావు, వలేటివారిపాలెం మండల మాజీ అధ్యక్షులు దామా ప్రవీణ్, మహిళానేత గుండ్లపాలెం సుజాత, కల్లూరి శ్రీను చంద్రమౌళి సహా 70కి పైగా కుటుంబాల వారు వైసీపీకి గుడ్ బై చెప్పేశారు. ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. వారందరికీ అభ్యర్థులు ఇద్దరూ సాదరంగా పార్టీలోకి ఆహ్వానం పలికారు. నాన్ లోకల్ అయిన బుర్రా మధుసూదన్ కు ఈ ప్రాంతంపై ఏమాత్రం అవగాహన లేదని, అతని ప్రవర్తన కూడా సరిగా లేనందున. స్థానికుడైన ఇంటూరి నాగేశ్వరరావుకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు కొత్తగా పార్టీలో చేరిన వారు తెలిపారు. వేమిరెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు.కార్యక్రమం లో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు హాజరయ్యారు.

## పవన్ కళ్యాణ్ సభ విజయవంతం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు విజయభేరి సభలో మార్మోగిన జన సైనికులు గిద్దలూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో సమీపంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ భారీ బహిరంగ సభ విజయవంతమైంది. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఈ నెల 13వ తారీఖున జరుగు సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి గిద్దలూరు నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ముత్తుముల అశోక్ రెడ్డి, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు సైకిల్ పై వేసీ వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సభ ముఖంగా తెలియజేశాను. వారు మాట్లాడుతూ కూటమి సభ్యులు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను గురించి వివరించారు. మన ముఖ్య ఉద్దేశం నారా చంద్రబాబు నాయుడిని ముఖ్య మంత్రిగా చేసుకొనవలెను. ఈ సమావేశానికి గిద్దలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి బెల్లంకొండ సాయిబాబు పాల్గొన్నారు. విజయ భేరి సభలో వీర మహిళలు, పురుషు టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సింహ గర్జన విజయభేరి లోసుమారు 20,000 వేల మంది ఉమ్మడి ఎన్‌డిఏ కూటమి నాయకులతో, కార్యకర్తలతో, అభిమానులతో భారీ బహిరంగ సభ దద్దరిల్లింది.



# వేములకు చెందిన 25 కుటుంబాలు టిడిపిలో చేరిక

దర్శి, మేజర్‌న్యూస్: జగన్‌పై ప్రజలకు నమ్మకం లేకనే టిడిపిలోకి చేరుతున్నారని దర్శి నియోజకవర్గం కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ అన్నారు. ముండ్లమూరు మండలంలోని వేముల గ్రామంలోని వాల్మీకి, బోయ, రజక, మైనారిటీలు 25 కుటుంబాలు వైసిపిని వీడి తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆ గ్రామానికి చెందిన పంది వెంకటప్పయ్య, పంది శ్రీను, పంది పెద్ద వెంకటేశ్వర్లు, పంది రామకృష్ణ, పంది పెద్ద ఏడుకొండలు, పంది చిన్న కేశవులు, పంది చిన్నయ్య,నల్లబోతుల సురేష్, నల్లబోతుల ఏడుకొండలు, నల్లబోతుల వెంకట రామయ్య, బరిగి





లక్ష్మయ్య, నల్లబోతుల రామయ్య, పంది వెంకటేశ్వర్లు, పంది ఏడుకొండలు, కుంద పెద్ద యోగయ్య, పంది చిన్న వెంకటేశ్వర్లు, ఆవులమంద గాలయ్య, షేక్ మీరావలి, ఆవులమంద హుస్సేన్, జానపాటి ఆంజనేయులు, టి.ఏడుకొండలు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గజ్జల సుబ్బ రెడ్డి, మాజీ సర్పంచ్ సూరపురెడ్డి ఏడుకొండలు రెడ్డి, బి.కోటిరెడ్డి, సూర శేషురెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

# ఒకటే లెక్క.. రాష్ట్రంలో కూటమి పక్క: వేగేశన




బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు బాపట్ల పట్టణంలో గల 1, 2, 3 వార్డుల్లో విస్తృత ప్రచారం చేశారు. ఎండల్లో సైతం వెళ్లిన ప్రజలు వేగేశన నరేంద్ర వర్మరాజు కి బ్రహ్మరథం పట్టారు, వృద్ధులు, దివ్యాంగులు సైతం వేగేశన నరేంద్ర వర్మ రాజు ని కలిసి మాట్లాడటం ప్రచారంలో హైలేట్ గా నిలిచింది. సూపర్ సిక్స్ పథకాల ద్వారా మహిళా సాధికారతే ధ్యేయంగా మహాశక్తి పేరిట తమ ప్రభుత్వం మహిళాభివృద్ధికి చేపట్టబోయే కార్యాచరణ గురించి వివరించారు. స్థానిక సమస్యలపై ఆయన మాట్లాడుతూ తాగునీరు, పారిశుధ్యం, వీధిలైట్లు, నిర్వహణ, మురుగు కాలువల ప్రక్షాళన, దోమల నివారణ మొదలగు సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి సమస్యను పరిష్కరించడంతో పాటు, యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు తమ దగ్గర అన్ని ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని వేగేశన యువతలో ధైర్యాన్ని నింపారు. ప్రతి పేదింటి పిల్లలు ఉన్నత చదువులు చదివి, సమాజంలో ఉన్నత స్థానానాల్లో ఉండాలనే సంకల్పంతో ఇంట్లో ఎంతమంది చదువుకున్నా సరే ప్రతి ఒక్కరికీ సంవత్సరానికి పదిహేను వేల రూపాయలు అందించి వారి భవిష్యత్తును తీర్చి దిద్దేలా చంద్రన్న అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. అదేవిధంగా వృద్ధులకు ప్రతి నెలా నాలుగు వేల రూపాయల ఫెంక్షన్, రైతులకు ఆర్థిక సాయంగా సంవత్సరానికి ఇరవై వేల రూపాయలను, ఆర్థిక సహాయం అందించనున్నామన్నారు. దివ్యాంగులకు ఆరువేల రూపాయలు ఇచ్చి వారిలో ఆత్మ స్థైర్యం నింపి ఆర్థికంగా ఆదుకోనున్నామన్నారు. అంతే కాకుండా ఎన్ డి ఎ రూపొందించిన మేనిఫెస్టోతో పాటు, లోకల్ మేనిఫెస్టో తో ప్రజలకు ఎన్నడూ లేనంత లబ్ధి చేకూరు తుందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే? సైకిల్ గుర్తుకి ఓటేసి టీడీపి, బీజేపీ, జనసేన, పార్టీలు బలపరిచిన తనను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

రాష్ట్రంలో ప్రజలు వైఎస్ఆర్సిపి అరాచక పాలనకు స్వస్తి పలుకుతారని కూటమికే జై కొడతారని అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను కుల మతాలకతీతంగా, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందించాలనే ధ్యేయంతో సూపర్ సిక్స్ పథకాలను రూపొందించారని సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతామని వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రజలకు హామీ ఇచ్చారు. సైకిల్ గుర్తుపై ఓటేసి తనను బాపట్ల ఎమ్మెల్యేగాను, అలాగే బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ కూటమి పార్టీలు బలపరిచిన ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ ని సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ఒంగోలు వైసిపి ఖాళీ

## టిడిపిలోకి కొనసాగుతున్న వలసలు

## వైసిపి ముఖ్య నేతలతో పాటు కార్పొరేటర్లు టిడిపి బాట

## 4, 48 డివిజన్ల కార్పొరేటర్లు టిడిపి తీర్థం

## పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికిన దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఒంగోలు వైసిపి ఖాళీ అవుతోంది. అధికార పార్టీ ముఖ్య నేతలతో పాటు కార్పొరేటర్లు కూడా సైకిలెక్కుతున్నారు. ఇంకా మరికొంత మంది కార్పొరేటర్లతో పాటు ముఖ్య నేతలు పార్టీ టిడిపి తీర్థం పుచ్చుకోనున్నారు. శుక్రవారం ఒంగోలులోని 4వ డివిజన్ కార్పొరేటర్ ఎస్‌కె నూరుజాన్, 48వ డివిజన్ కార్పొరేటర్ వేమూరి భవాని మాల్యాద్రిలు టిడిపిలోకి చేరారు. వారికి దామచర్ల పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు.

**1వ డివిజన్‌లో....** అదే విధంగా 1వ డివిజన్ కు చెందిన కోమటినేని విరభద్రరావు, పి అగ్గిప్పారాజు, చిడిపోతు అనిల్, కంటు రామారావుతో పాటు 50 కుటుంబాలు దామచర్ల సమక్షంలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా స్వాగతం పలికారు.

**పల్లెపాలెంలో....**కొత్తపట్నం మండలం పల్లెపాలెం గ్రామానికి చెందిన వల్లభుని పరందవమ్మ, కొక్కిలగడ్డ స్వాములమ్మ, సంకె కృపా, వల్లభుని సురేష్, రేవు రమణమ్మల వారితో 30 కుటుంబాలుకీ జనార్దన్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

**ఈతముక్కలలో...** కొత్తపట్నం మండలం ఈతముక్కల గ్రామానికి చెందిన వాయు ఏసురత్నం, మేకల విలన్స్ రాజు, బుచంగారి పోలయ్య వారితో పాటు 45 కుటంబాలు జనార్దన్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# భావితరాల భవిష్యత్తు ఉమ్మడి ప్రభుత్వంతోనే సాధ్యం:ఎమ్మెల్యే అనగాని




చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజల భవిష్యత్తు బాగుండాలి అంటే తెలుగుదేశం జనసేన బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండాలి అని ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో, చెన్నకేశవ నగర్, కస్తూరి వారి పేట లోని ప్రజలతో ఆత్మీయ సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసగాళ్లు వస్తారు మాయమాటలు చెబుతారు ఎవరు నమ్మి మోసపోవద్దు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తును నాశనం చేశారు. పెన్షన్ దారులకు పెన్షన్ ఇంటికి పంపించకుండా బ్యాంకుల్లో వేసి వారిని ఇబ్బందికి గురిచేస్తున్నారు. పెన్షన్ డబ్బులు పడ్డాయో లేదో తెలియక వృద్ధులు వికలాంగులు ఆందోళన చెందుతున్నారు. మన భవిష్యత్తు, మన పిల్లల భవిష్యత్తు, మనందరి భవిష్యత్తు బాగుండాలంటే ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావాలి. కావున సైకిల్ గుర్తుకే ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి మండల టిడిపి అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నారావు, బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాత ఏడుకొండలు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు సురేష్, ఉపాధ్యక్షులు పృథ్వి, బిజెపి నాయకులు కందుల చంద్రమౌళి, పి కృష్ణ ప్రసాద్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, క్లస్టర్ ఇంచార్జ్ ఎంఆర్పి మూర్తి, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, వి శ్రీనివాసరావు, నాగుల నరేంద్ర, సొంటి సుబ్బయ్య, సొంటి కోటయ్య, బెల్లంకొండ శ్రీను, పేరం శంకర్ బాబు,లచ్చి రామారావు, లచ్చి నవీన్, నాగుల రామకృష్ణ, కాటూరి శ్రీహరి, లచ్చి వెంకటేష్, అట్ల శీను, వాకా శివరామకృష్ణ, అవ్వరు రామారావు, ఈ ఊరి దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# దర్శిని అభివృద్ధి చేయడం నా సంకల్పం:గొట్టిపాటి లక్ష్మి




దర్శి, మేజర్‌న్యూస్: ల్యాండ్ టైటిలింగ్ చట్టం అనేది అతి భయంకరమైన చట్టం అని నియంతలు పాలించే దేశంలో కూడా ఇలాంటి చట్టం ఉండదని ఈ చట్టం అమలు అయితే మన దర్శిలోని ప్రజలు స్థలాలు, పొలాలు వాస్తవ యాజమానుల చేతిలో ఉండవని దర్శి ఎన్.డీ.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి మండలంలోని చలివేంద్ర, అబ్బాయిపాలెం, నడిమిపల్లి, కొత్తూరు, వెంకటాచలం పల్లి, తానంచింతల గ్రామాలలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి మాట్లాడుతూ ప్రజలు జీవితాంతం కష్టపడి సంపాదించి కొనుకున్న మన చిన్న పాటి ఆస్థి పై కూడా మనకు హక్కులు లేకుండా ఈ ప్రభుత్వం చేస్తుందని, జగన్ మన ఆస్తులను కొట్టేసి భయంకరమైన కుట్ర అని అన్నారు. దర్శి ఎమెల్యే అభ్యర్థిగా అవకాశం రావడం ద్వేవ సంకల్పం అని దర్శిని అభివృద్ధి చేయడం నా సంకల్పం అని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మల్లెపూల తోట రైతు వేదన కరెంటు కోతలు సాగునీటి సమస్యలు ధరలు లేకపోవడంతో మల్లెపూల రైతు ఆవేదన నేను అర్థం చేసుకున్నాను నేను రైతు కుటుంబం నుంచి వచ్చిన గొట్టిపాటి ఆడబిడ్డను నాకు రైతులు కష్టాలు తెలుసు దర్శి మండలం వెంకటాచలం పల్లె కొత్తూరు గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచార సందర్భంగా మల్లెపూల తోటలోకి వెళ్లి రైతు వేదన విన్నారు. అదేవిధంగా మల్లెపూలు కోసే వ్యవసాయ కూలీలు కూడా తమ వేదన వ్యక్తం చేశారు కూలి కూడా రావడం లేదని ధరలు లేనప్పుడు రైతులు కూడా ఇవ్వడం కష్టమవుతుందని కొనబోతే కొరివి అమ్మబోతే అడవి లాగ ఉందని ఆ కూలీల వేదన లక్ష్మికి వివరించటంతో రాబోయేది బాబు ప్రభుత్వం మీ కష్టాలు తీరుతాయి మీరందరూ నన్ను ఒక బిడ్డ లాగా ఒక అక్క లాగా ఒక చెల్లిలాగా ఆదరించండి అభిమానించండి సైకిల్ గుర్తుపై ఓటెయ్యండి రైతులకు సాగు తాగునీటికి ఇబ్బంది లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించి రైతుకు గిట్టుబాటు ధరలు ఉండే విధంగా మన ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని లక్ష్మి వారికి భరోసా ఇచ్చారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి నాతోపాటు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డిని గెలిపించలని కోరారు. ఈ కార్యక్రమంలో దర్శి మండలంలోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం స్వామి



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గ్రామాలు అభివృద్ధి జరిగిందని, మళ్లీ టీడీపీ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని కొండేపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. శుక్రవారం బింగినపల్లి, ఊళ్ళపాలెం, గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామస్థులు ఎమ్మెల్యే స్వామికి మేళ తాళాలతో, గజ మాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి గడపకు వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి ఒక్క మహిళకు 1500 రూపాయలు, మూడు సిలిండర్‌లు, మహిళలకు ఉచిత బస్సు, చదువుకునే ప్రతి విద్యార్థికి రూ.15వేలు, ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ కింద రూ.20వేలు, బీసీలకు 50 సంవత్స రాలుకు పింఛను లుతో ఈ ఆరు గ్యారెంటీ పథకాలకు అందిస్తామని హామీ ఇచ్చారు. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాలలో అవసరమైన మౌలిక వసతులును కల్పించి, సుందరంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ వైసిపి ప్రభుత్వంలో గ్రామాలలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఈ ప్రభుత్వాన్ని దుయ్యబెట్టారు. రానున్న ఎన్నికలలో కూటమి బలపరిచిన అభ్యర్థులు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి కొండేపి ఎమ్మెల్యే అభ్యర్థి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వాములను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ప్రతి గడపకు తిరిగి సూపర్ సిక్స్ పథకాలకు సంబందించిన కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య, ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ చైతన్య, గ్రామ కన్వీనర్ పూడి రోసి రెడ్డి, నాయకులు సన్నీబోయిన మాలకొండయ్య, బక్క రమణారెడ్డి, జె.ఎస్.పి నాయకులు రాజేష్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి కావాలంటే ఉగ్రను గెలిపించండి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముప్పాళ్ళపాడు గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం మన ఊరు మన ఊగ్ర సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి తిరిగి మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు నరసింహ రెడ్డి సతీమణి, కుమార్తె ప్రచారంలో పాల్గొని గత పాలనలో ఐదు సంవత్సరాలు కనిగిరిని అభివృద్ధి చెందేందుకు ఎంతో కృషి చేసి పేద ప్రజల పన్నులను పొందిన మన ఉగ్ర నరసింహారెడ్డిని మరొకసారి సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించి మన మండలాన్ని మన నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేలా కృషి చేస్తారని మరోసారి ఆశీర్వదిం చండి గ్రామ ప్రజలను కోరడం జరిగింది. అలాగే ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి కుమార్తె ముక్కు ఊహశ్రీ తన తండ్రి ఉగ్రకి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డికి సైకిల్ గుర్తు మీద ఓటు వేయమని ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సాని కొమ్ముతిరుపతిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, సుమిత్ర తిరుపతిరెడ్డి, ముప్పాళ్ళపాడు గ్రామ తెలుగుదేశం నాయకులు దిరి శనం హను మారెడ్డి, గోరా వెంకట రంగయ్య, కోటపాటి శేషయ్య, ది రిశనం వెంకటేశ్వర రెడ్డి బొప్పరాజు పరశురాం, నాగరాజు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# వడ్డెర్లకు అండగా నిలిచింది తెలుగుదేశం పార్టీ





సింగరాయకొండ, మేజర్‌న్యూస్: భవన నిర్మాణ కార్మికుల జీవనభృతి పట్ల వైసిపి ప్రభుత్వం తీసుకున్న విధాన నిర్ణయం వల్ల భవన నిర్మాణ కార్మికులు వలసలు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని ఎన్డీఏ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన శ్రీ వెంకటేశ్వర కళ్యాణమండపంలో శుక్రవారం జరిగిన వడ్డెరల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, వడ్డెర సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు వడ్డే వెంకట్, వెంకటరెడ్డి, వడ్డెర సంఘ రాష్ట్ర నాయకులు రాఘవులు తోపాట ఎన్డీఏ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీ అండగా నిలవడంతో పాటు రాజ్యాధికారంలో హక్కులు కల్పించిందని ఆయన అన్నారు. బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు చేయడం కాకుండా బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకువచ్చి వారికి అండగా నిలుస్తుంది అన్నారు. ఉచితంగా దొరకాల్సిన ఇసుక జగన్మోహన్ రెడ్డి అమ్ముకోవడం వల్ల భవన నిర్మాణ కార్మికులు గ్రామాలు విడిచి పక్క రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలుగుదేశం పార్టీ నుండి ఇసుకను ఉచితంగా అందించడం జరుగుతుం దన్నారు. తద్వారా రాష్ట్రంలో నిర్మాణాల పనులు వేగవంతంతో పాటు బడుగు బలహీన వర్గాల ప్రజలకు స్థానికంగానే పనులు చేసుకునే వేసులుబాటు కలు గుతుందన్నారు. టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం దోచుకోవడంపై పెట్టిన శ్రద్ధ పరిశ్రమలు తీసుకువచ్చి స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమైందని ఆరోపించా రు. స్థానికంగా పనులు లేక మన వడ్డెర సోదర సోదరీమణులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి పనులు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక జగన్మోహన్ రెడ్డి రద్దు చేసిన ఆదరణ లాంటి 30 పథకాలను తిరిగి పునరుద్ధస్తామని, 5000 కోట్ల రూపాయలతో ఆదరణ పథకాలు ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందన్నారు. ప్రతి మండల నియోజకవర్గ కేంద్రాల్లో కామన్ వర్క్ షెడ్స్, ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసి వారికి తగిన పారిశ్రామిక ప్రోత్సాహకాలు అందించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల టిడిపి జనసేన బిజెపి అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## ఇంటూరి గెలుపే లక్ష్యంగా భార్య సౌజన్య ఎన్నికల ప్రచారం





ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గం టిడిపి, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య ఉలవపాడులో శుక్రవారం శ్రీవిఘ్నేశ్వర స్వామి ఆలయం, కొత్తూరు ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం శుక్రవారం నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గం టిడిపి, బిజెపి, జనసేన, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి వేమూరి ప్రభాకర్ రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఆమె అభ్యర్థించారు. తెలుగుదేశం ప్రవేశపెట్టిన పథకాలే కాకుండా పిల్లల భావితరాల భవిష్యత్తు, రాజధాని, రాష్ట్ర అభివృద్ధిని గురించి ఒక్కసారి ఆలోచించాలని ఆమె ఓటర్లను విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటికి తిరుగుతూ ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు,గ్రామ అధ్యక్షుడు అంచుపోగు వాసు, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ మల్లవరపు సుబ్బారెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు తొట్టెంపూడి మాల్యాద్రి,ఎంపీటీసీ దార్ల యలమందమ్మ, మాజీ జిల్లా పరిషత్ కోఆప్షన్ మెంబర్ షేక్ బాజీ,చింతల సింగయ్య, బడితల శివ, దాసరి వెంకట్రావు, దార్ల కోటేశ్వరరావు, ఎండి కరీం, పొదిలి మాబాషా, షేక్ జిలాని, రాపూరి కోటేశ్వరరావు, చిరుతోటి గిరి, ఏకశిరి ప్రసాద్, షేక్ బాబు, మరిబోయిన శ్రీహరి, అమ్మనబ్రోలు రమేష్, బత్తిన రమేష్, షేక్ రంతుల్లా, చౌడుబోయిన హరిబాబు, యూనిట్ ఇన్చార్జి రాచగర్ల శివ, రావినూతల కనకారావు, పున్నెపల్లి పవన్ కుమార్, దాసరి సుబ్బారావు, కొండపనాయుడు, షేక్ వెల్డింగ్ ఖాదర్, రావినూతల రమేష్, కోటు బాలయ్య, రవి, సిహెచ్ రాజేష్, అమ్మనబ్రోలు మాధవరావు, ఎందేటి శ్రీహరి, కులిమి గోపాల్ రెడ్డి, తన్నీరు రవీంద్ర, సంఘా పాండురంగారావు, వాక సుధాకర్ రెడ్డి, బిజెపి నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జొన్నాదుల రాఘవయ్య, మండల అధ్యక్షుడు పాలూరు వెంకట్రావు, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు ఆడేల యల మందయ్య, మండల మహిళా మండలి అధ్యక్షురాలు సన్నెబో యిన ప్రభావతి, కందుకూరు మహిళా అధ్యక్ష కార్యదర్శులు ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ, మహిళలు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను పరిశీలించిన పిడి అర్జున రావు



కొండపి, మేజర్‌న్యూస్: మండలంలోని వెన్నూరులో జరిగిన వి.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్ రావు శుక్రవారం పరిశీలించారు. ఫీల్డ్ విసిట్‌కి వచ్చి ఉన్నారు వారి సూచనలు, సలహాలు ఇచ్చారు. కూలీలతో ఇంట్రాక్ట్ అవ్వడం జరిగింది. డిసిల్టింగ్ ఆఫ్ ట్యాంకు, కమ్యూనిటీ ఫారం పండు, ఆర్టికల్చర్ డ్రాగన్ ఫ్రూట్ విజిట్ చేయడం జరిగిందని ఏపివో తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట ఉపాధిహామీ సిబ్బంది ఉన్నారు. ఆయన వెన్నూరుతో ఆగకుండా, మండలంలోని మిగతా గ్రామాల్లో పరిశీలిస్తే, గ్రామాల్లో కరువు పని తీరు అర్థం అవుతుందని పలువురు కోరుతున్నారు.

# ప్రచారం చేసిన వేగేశన నరేంద్ర వర్మ, శ్రీవిద్య



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: సూర్యలంక, ఆదర్శ నగర్, రామ్ నగర్, ముత్తాయపాలెంలో విస్తృత ప్రచారం చేశారు బాపట్ల నియోజకవర్గ తెదేపా జనసేన బిజెపి కూటమి అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ, బాపట్ల పార్లమెంట్ కూటమి అభ్యర్థి తేనేటి కృష్ణ ప్రసాద్ కూతురు తేనేటి శ్రీవిద్య వెళ్లిన ప్రతిచోటా ప్రజలు వేగేశన నరేంద్ర వర్మరాజు కి, శ్రీ విద్యకి ప్రజలు నీరాజనాలు పలికారు, మహిళలు హారుతులిస్తూ, వారు ఇరువురికి ఘణస్వాగతం పలికారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా మహిళా సాధికారతే ధ్యేయంగా మహాశక్తి పేరిట తమ ప్రభుత్వం మహిళాభివృద్ధికి చేపట్టబోయే కార్యాచరణ గురించి వివరించారు. స్థానిక సమస్యలపై వారు మాట్లాడుతూ తాగునీరు, వీధిలైట్లు, మురుగు కాలువల ప్రక్షాళన, దోమల నివారణ మొదలగు సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా పని చేస్తామన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి సమస్యను పరిష్కరించడంతో పాటు, యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు తమ తమ దగ్గర అన్ని ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని యువతలో ధైర్యాన్ని నింపారు. ప్రతి పేదింటి పిల్లలు ఉన్నత చదువులు చదివి, సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉండాలనే సంకల్పంతో ఇంట్లో ఎంత మంది చదువుకున్నా సరే ప్రతి ఒక్కరికీ సంవత్సరానికి పదిహేను వేల రూపాయలు అందించి వారి భవిష్యత్తును తీర్చి దిద్దేలా చంద్రన్న అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. అదేవిధంగా వృద్ధులకు ప్రతి నెలా నాలుగు వేల రూపాయల ఫెంక్షన్, రైతులకు ఆర్థిక సాయంగా సంవత్సరానికి ఇరవై వేల రూపాయలను, ఆర్థిక సహాయం అందించనున్నామన్నారు. దివ్యాంగులకు ఆరువేల రూపాయలు ఇచ్చి వారిలో ఆత్మ స్థైర్యం నింపి ఆర్థికంగా ఆదుకోనున్నామన్నారు. అంతే కాకుండా ఎన్ డి ఎ రూపొందించిన మేనిఫెస్టోతో పాటు, లోకల్ మేనిఫెస్టో తో ప్రజలకు ఎన్నడూ లేనంత లబ్ధి చేకూరుతుందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే? సైకిల్ గుర్తుకి ఓటేసి టీడీపి, బీజేపీ, జనసేన, పార్టీలు బలపరిచిన నరేంద్ర వర్మ రాజు అనే తనను, ఎంపీగా తేనేటి కృష్ణ ప్రసాదం గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను కుల మతాలకతీతంగా, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందించాలనే ధ్యేయంతో సూపర్ సిక్స్ పథకాలను రూపొందించారని సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో కొత్తవెలుగులు నింపుతామని వేగేశన నరేంద్ర వర్మ రాజు, శ్రీవిద్య ప్రజలకు హామీ ఇచ్చారు. సైకిల్ గుర్తుపై ఓటేసి తనను బాపట్ల ఎమ్మెల్యేగాను, అలాగే బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ కూటమి పార్టీలు బలపరిచిన ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ని సైకిల్ గుర్తుపై ఓటేసి ఎంపీగా గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు,బాపట్ల జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త నామన శివన్నారాయణ, టీడీపీ, జనసేన, బీజేపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, సంకీర్ణ పార్టీల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండల జనసేన పార్టీ సమన్వయ కమిటీ నియామకం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గంలో రాబోవు ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గెలుపు కోసం జనసేన పార్టీ తరుపున తాళ్లూరు మండలం సమన్వయ కమిటి సభ్యులను ఏర్పాటు చేయడం జరిగింది. యర్రంశెట్టి చిరం జీవి, తోట కృష్ణ, కూటాల పవన్, చలువాది శింగయ్య, తూము సంజయ్, జువ్వ గుంట శేఖర్, మారిశెట్టి బ్రహ్మయ్య, సంగం బాబు, మార బోయిన ఆంజనే యులు, షేక్.నాగూర్ సిరాజ్, సాని అశోక్, పసుపులేటి కోటేశ్వరరావు, దర్శి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి గరికపాటి వెంకట్, తాళ్లూరు మండల సమన్వయ కమిటీ నియమించారు. యర్రంశెట్టి చిరంజీవి మాట్లాడుతూ మండల సమన్వయ కమిటీతో జనసేన పార్టీ ముందుకు తీసుకెళ్లి గొట్టిపాటి లక్ష్మి విజయానికి జనసైనికులు నిరంతరం శ్రమిస్తారని ఆయన అన్నారు.

## 13వ బ్లాక్‌లో మున్సిపల్ వైస్ చైర్మన్, వైకాపా నేతలు ఎన్నికల ప్రచారం

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని 13వ బ్లాక్‌లో ఎన్నికల ప్రచార భాగంగా శుక్రవారం 45 బూత్‌లో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్, చాతురాజు పల్లి అంజమ్మ శ్రీనివాస్, పిఎంసి చైర్మన్ కరిముల్లా, 13వ బ్లాక్ అధ్యక్షులు సయ్యద్ ఖలీల్, రాచకొండ శ్రీనివాసులు, మార్కాపురం సోషల్ మీడియా మహమ్మద్ రఫీ, ఎం.రామ్ రెడ్డి,



ఎస్.కె.అబ్దుల్ గఫూర్, కిషోర్, యేసయ్య, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రతి గడపగడపకు తిరుగుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికలలో మార్కాపురం నియోజకవర్గ వైకాపా అభ్యర్థి, గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను, అత్యధిక మెజారిటీతో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని, గడపగడపకు తిరిగి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టినటువంటి సంక్షేమ పథకాలు వివరించడం జరిగింది. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరలా వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రతి ఓటర్లకు తెలియజేశారు.

## అన్నా రాంబాబును, భాస్కర్‌రెడ్డిలను గెలిపించండి

### - 32 బ్లాక్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా కోడలు అనూష ఎన్నికల ప్రచారం

మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రజలకు ఈ ఐదేళ్ల పాటు నిరంతరంగా సంక్షేమం, అనేక రకాల అభివృద్ధి అందించిన ముఖ్య మంత్రి జగనన్న ప్రభుత్వానికి మళ్లీ అవకాశం ఇవ్వండని, అభివృద్ధే అజెండాగా పాలన కొనసాగిస్తున్న ముఖ్య మంత్రి జగనన్నకు అండగా ఉండి గెలిపించాలని మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సిపి అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు కోడలు అన్నా అనూష అభ్యర్థించారు. మార్కాపురం పట్టణంలోని 21వ వార్డ్‌లోని పలు వీధుల్లో వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు కోడలు అన్నా అనూష ప్రచార కార్యక్రమం నిర్వహించారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం పాలనలో జరిగిన లబ్దిని వివరించి రానున్న సార్వత్రిక



ఎన్నికల్లో మార్కాపురం నియోజకవర్గ అసెంబ్లీ వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మావయ్య అన్నా రాంబాబును, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేదలకు దోచిపెడుతున్నారని ఏడ్చిన చంద్రబాబు, పవన్, లోకేష్‌లు ఆ పథకాలు కొనసాగిస్తానని చెబుతూ మోసం చేసేందుకు వస్తున్నారని వారి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. ఈ ఎన్నికలు పేదవారికి పెత్తందారులకు మధ్య జరుగుతున్నాయని, ప్రజలు వైఎస్సార్సీపీ వైపే ఉండి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. తన మావయ్య అన్నా రాంబాబు ఆపదలో ఉన్న వారికీ అండగా ఉంటారన్నారు. అదే విధంగా ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ప్రజల మధ్యలోనే ఉంటూ వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా మంచి చేసే మావయ్య అన్నా రాంబాబుని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ముందుగా వార్డులోని పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా కోడలు అనూషని ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం టౌన్‌కు చెందిన పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించాలని ప్రచారం

### - ఇంటింటా సూపర్ సిక్స్ పథకాలను పంపిణీ చేసిన ఆకుపాటి

పామూరు, మేజర్‌న్యూస్: ఈ నెల 13న జరుగు సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డిని, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిలను అఖండ మెజారిటీతో గెలిపెంచాలని పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్, నీరుకట్టు రసూల్ అన్నారు. టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని కందుకూరు రోడ్, ట్యాంక్ బజార్‌లో ఇంటింట తిరిగి టీడీపీ నాయకులతో కలసి ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేసి ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి గెలిపించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో నీరుకట్టు రసూల్, చాంద్ బాషా, గాడి మహేంద్ర, నక్క తిరుపతయ్య, ఆవుల



నారాయణ, శ్రీను, ఇండ్ల నరసింహ, బ్రహ్మ నాయుడు, జి.యం.రంగా, శ్రీకాంత్, మురళి, పీరా, ఆర్.మూర్తి, వీర నారాయణ, మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణుల సంక్షేమ చంద్రబాబుతోనే సాధ్యం

చీరాల, మేజర్ న్యూస్: మాజి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే బ్రాహ్మణుల సంక్షేమం సాధ్యమైతుందని ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు. స్థానిక ఎన్‌విఎస్ అండ్ ఎస్‌జెఆర్ కళ్యాణ మండపంలో శుక్రవారం



బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం నిర్వహించగా ఎంఎం కొండయ్య ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో ఆలయ అర్చకులపై దాడులు జరిగాయని గుర్తు చేశారు. రాక్షస పాలనను అంతం చేసి, అధికారాన్ని నారా చంద్రబాబునాయుడుకు అప్పగిస్తే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఎంఎం కొండయ్య అన్నారు. ఎమ్మెల్యేగా నన్ను, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్‌ను, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నాగార్జున రెడ్డికి కంచిపల్లి గ్రామస్తులు మద్ధతు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డికి గిద్దలూరు మండలం కంచిపల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు మద్దతు తెలిపాయి. గురువారం వైఎస్ఆర్సీపీ నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డిని కలిసిన కంచిపల్లి గ్రామస్తులు



నాగార్జున రెడ్డికి మద్దతు తెలుపుతున్నామని చెప్పారు. జరగబోవు ఎన్నికలలో ఆయనకు సంపూర్ణ మద్దతు తెలిపి ఆయన గెలుపు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి, వెలిగండ్ల సంపత్ కుమార్ రెడ్డి, వెలిగండ్ల మహేష్ రెడ్డి, గోటికే రవీంద్ర రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలోకి బిజెపి నేతలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలో శుక్రవారం గిద్దలూరు శాసనసభ్యులు మార్కాపురం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్న రాంబాబు సమక్షంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కంభం వెంకటరమణారావు, మాజీ కౌన్సిలర్ నందిగం శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ జలుకూరి సత్యవతి, పెరివేముల పెద్ద రంగడు, పారుమంచాల చిన్న కృష్ణయ్య, దండూరి కోటయ్య, సయ్యద్ ముజీబ్, ఎస్.కె.కరిముల్లా, ఎస్కే గౌస్ మొద్దీన్, గంగిరెడ్డి, పలువురు 9వ బ్లాక్, పదో బ్లాక్ నాయకులు వైసిపి పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెంచికల కాశయ్య, నజీర్,



ఉప్పు బాబు, మొగలి ఇస్మాయిల్ బేగ్, బెల్లంకొండ గోపి, రఘుపతి శివ, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ గిద్దలూరు శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గ వైకాపా అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిల గెలుపు కోసం తమ శక్తి వచ్చిన లేకుండా కృషిచేసి రెండు వాటిని గుర్తుపై వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు.

## ముఖ్యమంత్రి సభకు బయలుదేరిన వైసీపీ శ్రేణులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శుక్రవారం కనిగిరి పట్టణంలో నిర్వహించిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఎన్నికల ప్రచార సభకు మండలంలోని పలుగ్రామాల నుండి మహిళలు యువకులు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పలు వాహనాల్లో బయలు దేరి వెళ్ళారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో వందలాది



వాహనాలు వైసీపీ శ్రేణులు స్థానిక పార్టీ కార్యాలయం నుండి ర్యాలీనిర్వహించి కనిగిరి బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా కనిగిరి వెళ్ళిన వారిలో మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## ఉమ్మడి కూటమిని గెలిపించుకుందాం

చీరాల, మేజర్ న్యూస్: నియోజకవర్గ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్యను అఖండ మెజార్టీతో గెలిపించుకుందామని నాయకులు ప్రజలకు పిలపు నిచ్చారు. మండలంలోని ఈపూరుపాలెం గ్రామంలో ఉమ్మడి కూటమి నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించి సూపర్ సిక్స్ పథకాల



గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఎంఎం కొండయ్యను, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్‌ను, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో గుర్రం వెంకటేశ్వర్లు, గుద్ధంటి చంద్రమౌళి, అందే ఉమామహేశ్వరరావు, అవ్వారు సాంబయ్య తదితర ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కరణం వెంకటేష్‌ను ఎమ్మెల్యేని చేద్దాం

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కరణం వెంకటేష్ బాబును ఎమ్మెల్యేని చేద్దాం అని కౌన్సిలర్ గోలి జగదీష్ ప్రజలకు



పిలుపునిచ్చాడు. మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో శుక్రవారం గోలి జగదీష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించగా ముఖ్య అతిధిగా కరణం వెంకటేష్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్య క్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న మార్కాపురం వైకాపా అభ్యర్థి అన్నా

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్ :మండలంలోని కొనకనమిట్ల, నాగరాజు కుంట, మునగపాడు, బచ్చల కూరపాడు గ్రామాలలో వైకాపా మార్కాపురం అభ్యర్థి అన్నా రాంబాబు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప, గడప తిరుగుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ నేను ఉన్నానంటూ భరోసా ఇచ్చారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని మార్కాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు ఆదరించాలని,ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి



అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి కోరారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ యాదవ్ ,జడ్పీటీసీఅక్కి దాసరి ఏడుకొండలు, కొనకనమిట్ల సర్పంచ్ సిగనం లక్ష్మీ కొండయ్య, ఎంపీటీసీ కళ్లం సుబ్బమ్మ,మాజీ సర్పంచ్ ఉడుముల గురువారెడ్డి, మునగపాడు సర్పంచి పోలేపల్లి సిద్ధాబి, మండల కన్వీనర్ మోర శంకర్ రెడ్డి, మండల ఇన్చార్జి వరుణ్ బాబు, సొసైటీ అధ్యక్షులు కామసాని వెంకటేశ్వర్ రెడ్డి, కామసాని శిషి రెడ్డి, మాజీ సర్పంచ్ గర్రె శీను, మాజీ ఎంపీటీసీ శేఖర్ , మాజీ సర్పంచ్ బాల పిచ్చయ్య, సింగారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, కళ్ళం దిబ్బారెడ్డి, మెట్టు అల్లూర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.తొలుత మార్కాపురం వైకాపా అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు, రాష్ట్ర ఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి లను పలువురు నాయకులు పూలమాలు వేసి శాలివాలు కప్పి ఘనంగా సత్కరించారు. మహిళలు తిలకం దిద్ది హారతులు ఇచ్చారు. మండలంలోని బచ్చల కూరపాడు గ్రామంలో సర్పంచి మెట్టు రవణమ్మ, వైసీపీ మెట్టు వెంకటరెడ్డి లు పూలమాలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సర్కరించారు.

## ఆమంచిని ఎమ్మెల్యేగా గెలిపించుకుందాం

చీరాల, మేజర్ న్యూస్: మాజి శాసన సభ్యుడు ఆమంచి కృష్ణమోహన్‌ను మరో సారి ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తులాబంధు సురేష్ అన్నారు. గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించగా ఆమంచి కృష్ణమోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమంచి మాట్లాడుతూ నియోజకవర్గంలో నా పాలనలో జరిగిన అభివృద్ధి గుర్తించి ప్రజలు నాకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమలో అసోసియేషన్ సెక్రటరీ వంక మురళి, సెక్రటరీ బర్నిగల నాగేశ్వర రావు, టెజ్రరర్ బొల్లిశెట్టి స్వామి, సభ్యులు లక్ష్మీనారాయణ, కడలి జగదీష్, గణేష్ జ్యూయలరీ రవి, రాంబాబు, ఊటుకూరి సత్యం, వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ ఆనంద్, ఊటుకూరు సుబ్బారావు, కొనిజేటి సురేష్, అచ్యుత వెంకటేశ్వరరావు, మాజి మున్సిపల్ చైర్మన్ మోదడుగు రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఎన్నికల ప్రచారసభలో మండల ప్రజాప్రతినిధులు

సి.యస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి పట్టణంలో శుక్రవారం నిర్వహించిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఎన్నికల ప్రచారసభలో మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో తిరిగి వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని కనిగిరి నియోజక వర్గంలో ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ యాదవ్ భారీమెజారిటీతో విజయం సాధించి కనిగిరికొండపై వైసిపి జెండా రెపరెపలాడుతుందని అందుకు నిదర్శనం కనిగిరి బహిరంగసభకు వచ్చిన అశేష పజానీకం అని పలువురు అన్నారు.

## పింఛన్ కోసం తిరిగి వడదెబ్బకు వృద్ధు రాలు మృతి

సంతమాగులూరు, మేజర్ న్యూస్: మండలంలోని వెల్లలచెరువు గ్రామానికి చెందిన చాగంటి సుబ్బాయమ్మ గురువారం సామాజిక పింఛన్ కోసం గ్రామంలోని సెంట్రల్ బ్యాంక్ వద్దకు వెళ్ళింది ఎండకు తాళలేక ఇంటికి వెళ్లి గురువారం సాయంత్రం వడదెబ్బతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు ఇప్పటికే మండలంలోని చాలా గ్రామాలలో పింఛను బ్యాంకులో అకౌంట్ లో పడిందో చేతికి ఇస్తారో తెలియక గ్రామాలలో సచివాలయానికి వెళ్ళగా బ్యాంకు ఎకౌంట్లో జమ చేశారని సచివాలయ సిబ్బంది తెలియజేయడంతో పింఛన్ కోసం సచివాలయం బ్యాంకుల చుట్టూ తిరగడమే వృద్ధులకు శాపంగా మారింది బ్యాంకు ఎకౌంటు ఉన్న వృద్ధులకు కూడా మూడవ తేదీ సాయంత్రం వరకు ఎక్కువమందికి జమ కావకపోవడంతో సామాజిక పింఛన్దారులు ఆందోళన చెందుతున్నారు ప్రతి ఒక్కరికి ఇంటికి వచ్చి పింఛను ఇప్పించాలని ప్రజలు కోరుతున్నారు

## టిడిపిలోకి 25 కుటుంబాలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీలోకి వై.సి.పి నుండి చేరికలు రోజు రోజుకు పెరుగు తున్నాయి. ఎన్.డీ.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ లలిత్ సాగర్ ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ముండ్లమూరు మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన వైకాపా నాయకులు సోమేపల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో వేంపాడులో 15 కుటుంబాలు టిడిపిలో చేరారు. అంజిరెడ్డి ఆధ్వర్యంలో నాయుడు పాలెంలో 5కుటుంబాలు వైసిపిని వీడి తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరటం జరిగినది. ముండ్లమూరులో గోపనబోయిన ఫిలిప్ రాజు ఆధ్వర్యంలో ఎస్సి కాలనీకి చెందిన 5 కుటుంబాలు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో ముండ్లమూరు మాజీ సర్పంచ్‌లు మేదరమెట్ల



వెంకట్రావు, బేతపూడి బ్రహ్మేశ్వర రావు, టిడిపి నాయకులు గంగినేని శేషగిరిరావు, మేదరమెట్ల సుబ్బారావు, గ్రామ సర్పంచ్ వద్దిపోగు ఆదిలక్ష్మి, గురవయ్య, ముప్పాళ్ళ కోటేశ్వరరావు, మేదరమెట్ల కొండలరావు, గుత్తా సుబ్బారావు, బోడపాటి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### - ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి జివెద్ అన్వర్

పొదిలి,మేజర్‌న్యూస్: అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మార్కాపురం కాంగ్రెస్ అభ్యర్థి సయ్యద్ జావెద్ అన్వర్ అన్నారు.శుక్రవారం స్థానిక 1,2,3 వార్డుల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను,ఎంపిగా ఈదా



సుదాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కులాలు,మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందుతున్నారని విమర్శించారు.రాష్ట్రంలో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి పేరును అడ్డుపెట్టుకొని సిఎం జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు.అన్నివర్గాలకు న్యాయం జరగాలంటే రానున్న ఎన్నికల్లో అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావాలన్నారు.కార్యక్రమంలో పొదిలి, కొనకనమిట్ల, మార్కాపురం, తర్లుపాడు మండల అధ్యక్షులు షేక్ నసరుద్దీన్,ధర్నాసి సుబ్బారావు, ఇస్మాయిల్, బడేసాహెబ్,సిపిఎం,సిపిఐ నాయకులు ఎం రమేష్,కెవి రత్నం,షేక్ బాబావలి,జిల్లా ఉపాధ్యక్షులు నేతపాలెం బాబు,మండ కిస్సాల్ అధ్యక్షులు కొత్తపులి వెంకట్వేరరెడ్డి,దేసిరెడ్డి శ్రీనివాసరెడ్డి,మూగచింతల మాజీ సర్పంచ్ ఐజాక్ తదితరులు పాల్గొన్నారు.

## అంబవరంలో కల్పనా రెడ్డి ఎన్నికల ప్రచారం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అంబవరం గ్రామంలో మొదలైన వైస్సార్సీపీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే



అభ్యర్థి కుందూరు నాగార్జున సతీమణి కుందూరు కల్పన, ఎంపీపీ కడప లక్ష్మి, సర్పంచ్ కృపమ్మ ఎంపీటీసీ సీతమ్మ మాట్లాడుతూ మీ అమూల్యమైన ఓటు ఈనెల 13న జరుగు సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గుర్తు ఫ్యాన్ గుర్తుపై వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శభాష్ ...కమిషనర్

### నగర పంచాయతీ కమిషనరే శ్రామికుడైన వేళ

పొదిలి, మేజర్ న్యూస్ : గత మూడు నెలలుగా విశ్వనాధపురం లోని కాలేజీ గ్రౌండ్లో చెత్త పేరుకుపోయి వాకర్సు పలు ఇబ్బందులు పడుతున్నారు. సమాచారం తెలుసుకున్న నగర పంచాయతీ కమిషనర్ కె చంద్రశేఖర్ రెడ్డి ముందుకు వచ్చి నడుం బిగించి పారిశుద్ధ కార్మికులతో చీపురు పట్టి సుబ్రపరిచారు. దగ్గరుండి కాలేజీ గ్రౌండ్లో పారిశుద్ధ కార్మికులతో చెత్తాచెదారాలను తొలగించారు. మున్సిపల్ కమిషనర్ పనితీరును పలువురు వాకర్సు ప్రత్యేకంగా అభినందించారు.



## వైసీపీ నూతన కార్యాలయం ప్రారంభం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గంగవరం సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన వైసిపి కార్యాలయంను శుక్రవారం వైసీపీ



మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి దుంపా రమణమ్మ, ఎంపీపీ బుడం గుంట విజయ, సర్పంచ్‌లు తానిపర్తి వెంకటరెడ్డి, బొడ్డు రామారావు, వైసీపీ నాయకులు బి.శివరామయ్య, గోరింట్ల వెంకట్రావు, తలారి కోటయ్య, నల్లూరి భాస్కర్, ఆలూరి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ నూతలపాటి సుందర్ రావు, మంచి కంటి రామిరెడ్డి, ప్రేముల బ్రహ్మయ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి కావాలంటే వైసీపీని గెలిపించాలి

సంతమాగులూరు, మేజర్ న్యూస్: సమాజం అని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అద్దంకి వైసిపి ఇంచార్జ్ హనిమిరెడ్డి అన్నారు మండలంలోని కొమ్మలపాడు గ్రామంలో శుక్రవారం ఆయన ప్రచారం నిర్వహించారు సంక్షేమ అభివృద్ధి పథకాలు ముందుకు సాగాలంటే జగన్ రెడ్డి ప్రభుత్వానికి సాధ్యమని రానున్న ఎన్నికలలో అసెంబ్లీ అభ్యర్థిగా తనను బాపట్ల పార్లమెంటు అభ్యర్థిగా నందిగామ సురేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు దేశంలో ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి పథకాలను జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు ఓరుగంటి కోటిరెడ్డి అప్పి రెడ్డి స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టరు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాట్లును జాయింట్ కలెక్టరు మరియు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్.గోపాలకృష్ణ పరిశీలించారు. 4,5,6,7 తేదిలలో ఎన్నికల విధులలో ఉన్న



ప్రభుత్వ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించు కునేందుకు ఫేసిలిటేషన్ కేంద్రాన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయటం జరిగింది. ఇక్కడ 5 కేంద్రాలను ఏర్పాటు చేశారు. సిబ్బందికి శిక్షణ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని నాగులుప్పలపాడు, మద్దిపాడు, సంతనూతలపాడు, చీమకుర్తి తహశీల్‌దార్లులు, ఎంపిడిఓలు మరియు పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరణం వెంకటేష్‌ను గెలిపించుకుందాం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబును మనమందరం కలిసి గెలిపించుకుందామని మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో శుక్రవారం జంజనం



శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించగా కరణం వెంకటేష్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా నన్ను, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను, ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహనరెడ్డిని మరోసారి ప్రజలందరూ కలిసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఆర్ హ్యాండ్లూమ్ అధినేత దామర్ల శివయ్య తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులున్నారు

## టిడిపిలోకి వలసలు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు ఆధ్వర్యంలో సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీల కూటమి శాసనసభ అభ్యర్థి బిఎన్ విజయ్ కుమార్ సమక్షంలో శుక్రవారం మద్దిపాడు మండలం వైసీపీ



బీసీ నాయకులు, రాచవారిపాలెం గ్రామం చెందిన రెంకెల మల్లయ్య, వారి అనుచరులు వైసిపి పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోనికి చేరారు. వారికి విజయ్ కుమార్ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ రేపు రాబోయేది రామరాజ్యమని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అలా జరగాలంటే నారా చంద్రబాబు నాయుడుని, ఇక్కడ నన్ను మీరు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీ తోటి మమ్మల్ని శాసనసభకు పంపించవలసిందిగా వినయ పూర్వకంగా కోరారు. ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కష్టపడి పార్టీకి కృషి చేయాలని కోరారు. జయంత్ బాబు మాట్లాడుతూ అందరూ ఏకతాటిపై నడిచి సైకిల్ గుర్తుపై ఓటు వేస్తే రేపు రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది తెలుగుదేశం పార్టీ ఖాయం. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేది నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, తెలుగు రైతు అధ్యక్షులు రావి ఉమామహేశ్వరరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అడ్డాల ఫణి, బూత్ కన్వీనర్ స్వయంపు శ్రీనివాస రావు, నాగన్నపాలెం సర్పంచ్ కాకర్ల విజయ్ కుమార్, కాకర్ల వాసు, మండల, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జనసేనలో భారీగా చేరికలు

కందుకూరు, మేజర్ న్యూస్ : కందుకూరు టౌన్ 17వ వార్డులో తూర్పు బలిజ పాలెం తెలప్రోలు రామకృష్ణ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి జనసేన పార్టీలోకి 48 కుటుంబాలు చేరారు ఎన్డీఏ కూటమిలో భాగంగా కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య ఆధ్వర్యంలో భారీ స్థాయిలో అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నవారు ప్రకాశం జిల్లా కాపు సంఘం అధ్యక్షులు కొక్కిరాల సంజీవ్ కుమార్, ప్రకాశం జిల్లా జనసేన ఐటీ కోఆర్డినేటర్ యాదాల కోటి జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్



దరిమడుగు నాగరాజు కందుకూరు మండల జనసేన పార్టీఅధ్యక్షుడు గోకరాజు మదన్ ఒంగోలు టీం సురేష్ బాబు వసంతపు మాలకొండయ్య తెలప్రోలు చిన్న సెంట్రల్ ఆంధ్ర ప్రోగ్రామింగ్ కమిటీ పంది వంశీకృష్ణ ప్రోగ్రామింగ్ కమిటీ ప్రకాశం జిల్లా కొణిదెల సిద్దయ్య జనసేన నాయకులు ఏకాంబరం మురళి సిగా తిరుపాలు ఆవుల రవి శెట్టి కొండలరావు పత్తి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు జనసేన పార్టీలో చేరిన వారి లో గోనుగుంట అశోక్ కుమార్ తిరుమల శెట్టి వెంకట్రావు షేక్ ఫయాజ్ అచ్యుత సాయి తేజ గుర్రం రమేష్ గుర్రం రంగారావు ముక్కాల మయూరి చంగా కృష్ణ చంగా సుబ్బారావు చంగా వెంకటేశ్వర్లు చౌడం నరసింహ గజ్జి గుంట శీను గజ్జిగుంట నాగేష్ చౌడం శ్రీను చవడం మాల్యాద్రి చంగా నాగరాజు షేక్ మీరా షేక్ మస్తాన్ జి లక్ష్మణరావు జి శ్రీను పి వెంకటేశ్వర్లు నాగిశెట్టి సురేష్ అక్కుల మల్లికార్జున తోట బాలాజీ తోట లక్ష్మీనారాయణ తోట శ్రీను తోటప్రసాద్ తెలప్రోలు కార్తికేయ తెలప్రోలు ఫణి కుమార్ తెలప్రోలు వెంకట్రావు(చిన్నా) తెలప్రోలు రామకృష్ణ అప్పుల సత్తిబాబు దొరడ్ల సుబ్రహ్మణ్యం దొరడ్ల నాగ్ తోట యానాది,మాలి, ఆనంద్ ప్రసాద్ కోటేశ్వరరావు చంద్ర పాండు రియాజ్ ఫయాజ్ జనసేన పార్టీలో చేరి ఎన్డీఏ కూటమి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు కు మద్దతు పలికారు

# అభివృద్ధి, సంక్షేమానికి మేము సిద్ధం: వేమిరెడ్డి, ఇంటూరి

- వలసలు వెళ్లాల్సిన పనిలేకుండా ఇక్కడే ఉపాధిసృష్టి
- సోమశిల నుంచి 1.5 టిఎంసీల నీళ్లు రాళ్లపాడుకు తీసుకొస్తాం
- ఎన్నికల ప్రచారంలో వేమిరెడ్డి, ఇంటూరి ఉమ్మడిహామీ
- లింగసముద్రంలో రోడ్ షో సూపర్ హిట్



లింగసముద్రం , మేజర్ న్యూస్ : కందుకూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని, స్థానికంగానే పరిశ్రమలు, కంపెనీలు ఏర్పాటు చేసి తద్వారా ఈ ప్రాంత ప్రజలకు ఇక్కడే ఉపాధి ఉద్యోగాలు సృష్టించడమే తమ మొదటి లక్ష్యమని ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఉమ్మడిగా ప్రకటించారు. అప్పుడే వెనుకబడిన కందుకూరు నియోజకవర్గంలో సంపూర్ణంగా అభివృద్ధి జరిగి, వలసలు ఆగిపోతాయని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా లింగసముద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు వేముల గోపాలరావు ఆధ్వర్యంలో, శుక్రవారం మధ్యాహ్నం భారీ రోడ్ షో జరగగా, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావుతో పాటు ఒంగోలు





పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ హాజరయ్యారు. పంచాయతీ పరిధిలోని వాకమళ్లవారిపాలెం నుంచి లింగసముద్రం బస్టాండ్ సెంటర్ వరకు జరిగిన రోడ్డు షో కు తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. నేతలపై పూలవర్షం కురిపిస్తూ, హారతులు, గజమాలతో ఘనస్వాగతం పలికారు.

ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో సముద్రతీరం, రైల్వేలైను, నేషనల్ హైవే ఉన్నాయని.. శాశ్వత నీటివసతి కూడా ఏర్పాటు చేసుకుని ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసుకుంటే అందరికీ చేతినిండా పని దొరుకుతుందన్నారు. రాబోయే కూటమి ప్రభుత్వంలో పరిశ్రమల ఏర్పాటు దిశగా ముందడుగు వేస్తామని హామీ ఇచ్చారు. లింగసముద్రం మండలంలో ప్రజాస్పందన బాగుందని సంతోషం వ్యక్తంచేస్తూ... ఇక్కడ గెలుపు పై ఎలాంటి అనుమానం లేదని, మెజారిటీ పైనే దృష్టి పెట్టి నేతలంతా పనిచేయాలని వేమిరెడ్డి పిలుపునిచ్చారు.

ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో వైజాగ్ లో భూములను దోచుకున్న విజయసాయిరెడ్డి గ్యాంగ్, ఈ ప్రాంతాన్ని కూడా పిండి చేసేందుకు వచ్చిందన్నారు. ఇక ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదని, కనిగిరిలో ఆయన వెలగబెట్టిన ఘనకార్యాల గురించి ఇప్పటికే కందుకూరు ప్రజలకు అర్థమైందన్నారు. సోమశిల నుంచి మనకు రావాల్సిన ఒకటిన్నర టిఎంసీల నీటిలో అర టిఎంసీ కూడా తెచ్చుకోలేకపోయామని, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి ఏటా మనకు రావాల్సిన నీటిని కచ్చితంగా తీసుకొచ్చి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నూకసాని బాలాజీ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం జరిగేలా ఎన్డీఏ కూటమి మేనిఫెస్టో ఉందని, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇద్దరు అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. నియోజకవర్గ బిజెపి సమన్వయకర్త ఘట్టమనేని హరిబాబు, నియోజకవర్గ టిడిపి ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, మాజీ ఎంపీపీ కల్పన, లింగసముద్రం టిడిపి అధ్యక్షుడు గాలంకి ప్రసాద్, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు అంగులూరి నరసింహారావు, జనసేన నియోజకవర్గ నాయకులు దేవళ్ళ భాస్కర్, పార్టీ నాయకులు కొట్టే నారాయణ, కొణిదల శ్రీనివాసులు, బింకం నాగేంద్ర, బిజెపి నాయకులు మట్లే ఏడుకొండలు, ఇంకా మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## వాలంటీర్‌ను పరామర్శించిన మంత్రి మేరుగు నాగార్జున



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధి లోని దొడ్డ వరప్పాడుకు చెందిన గ్రామ వాలంటీర్ బొడ్డు సాయిరాం అనారోగ్యంతో బాధ పడుతూ ఒంగోలు లోని ఉపాస్ ఆసు పత్రిలో చికిత్స పొందు చుండగా ఈ విషయం తెలుసుకున్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి మేరుగు నాగార్జున శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య విషయాలు తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. మంత్రి వెంట దొడ్డవరప్పాడు

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరొకరికి గాయాలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ సమీపంలో అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై నియర్ ఎంపీడీవో ఆఫీస్ సమీపంలో ఓ ద్విచక్ర వాహనాన్ని తప్పించే క్రమంలో మూడు ద్విచక్ర వాహనాలను కారు ఢీకొట్టింది. ఒకరు గంగవరపు గాలి రెడ్డి (59) అనే వ్యక్తి మృతి, మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడ్డ వెంకటరమణ స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడు, క్షతగాత్రుడు గిద్దలూరు మండలం క్రిష్టం శెట్టిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తులుగా గుర్తించారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మినీ లారీ ఢీకొనడంతో మహిళా మృతి చెందగా మరో మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన ఉలవపాడు రాజుపాలెం మధ్య 16 నెంబర్ జాతీయ రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు నూజివీడు నుంచి మామిడికాయల లోడుతో చిత్తూరు వైపు వెళ్తున్న మినీ లారీ జాతీయ రహదారి ప్రక్కన మామిడి కాయలు విక్రయిస్తున్న దుకాణం వైపు దూసుకు వెళ్లడంతో ఈ ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో ఉలవపాడుకు చెందిన ధన్యాసి కొండమ్మ 48 స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా కొద్దిసేపటికి మృతి చెందింది.నిద్రమత్తులో వాహనం నడపటం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు ఎస్సై ఏ బాజిరెడ్డి తెలిపారు.లారీ డ్రైవర్ ను ఆదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న ఎస్ఐ బాజిరెడ్డి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడులో అక్రమంగా లారీలో తరలిస్తున్న 1500 కేజీల రేషన్ బియ్యాన్ని ఎస్ఐ బాజిరెడ్డి శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని రెవిన్యూ అధికారులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# 29వ డివిజన్‌లో టిడిపి విస్తృత ప్రచారం

### మాగుంట, దామచర్లను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి

ఒంగోలు, మేజర్‌న్యూస్: 29వ డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర, వర లక్ష్మి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం విస్తృతంగా కొనసాగుతోంది. కొనిజేడు బస్టాండ్ సెంటర్లో ఇంటింట పర్యటించారు. ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్దన్‌ని ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసుల రెడ్డిని ఇద్దరినీ అత్యధిక మెజారిటీతో గెలిపించమని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈప్రచారంలో కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ముత్యాల నాగేశ్వరరావు, కోటా రాంబాబు, ఆవుల బ్రహ్మం, పోతంశెట్టి దుర్గాప్రసాద్ కందులు పద్మ, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి దండే అనిల్, పోతంశెట్టీ శ్రీ పాద సాయి, భూత్ ఇన్చార్జిలు ఎండ్లూరి నాగేశ్వరరావు, గుంజి విజయలక్ష్మి, డీలక్స్ మస్తాన్, ఆటో మస్తాన్, సయ్యద్ రబ్బాని, షేక్ సుభాని, షేక్ అష్రఫ్ వలీ, షేక్ రసూల్ బాషా, షేక్ కాలేషా, అయినాబత్తిన వెంకటేష్,చెన్ను శివ, దేవరకొండ నవీన్ బాబు, మేకల నారాయణ, పసుపులేటి ప్రభు, కండ్లగుంట మస్తాన్ బాబు, మునగాల రామాంజనేయులు, మన్నేపల్లి శ్రీను, తోట నారాయణ, సోమా నాయక్, గుర్రం ఆకాష్, పల్లపు సుమంత్, కూటాకొల్ల శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఏలూరి వెంకటేష్, సింగరాజు తేజ, తదితర కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.





# బ్రాహ్మణ సమాజానికి అండగా ఉంటాం

**- ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలి**

**- బ్రాహ్మణ ఆత్మీయ సమావేశంలో దామచర్ల**

ఒంగోలు, మేజర్‌న్యూస్‌త: బ్రాహ్మణ సమాజానికి అండగా ఉంటానని ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ అన్నారు. నగరంలోని గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ హాల్లో బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ శ్రీశైలం బోర్డు డైరెక్టర్ కోసూరు శ్రీరామ్ మూర్తి అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ 2014 నుంచి 2019 కాలంలో బ్రాహ్మణుల సమస్యలపైన బ్రాహ్మణులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి పేదరికం నుంచి ఆర్థిక వేసులపాడు కల్పించేందుకు చెత్త శుద్ధితో కృషి చేస్తామన్నారు. తెలుగుదేశం అధికారులకు వస్తే బ్రాహ్మణ కార్పొరేషన్లు పునరుద్ధరించి పేదల సంక్షేమం కోసం పనిచేస్తామని వారు అన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటుగా బ్రాహ్మణులకు 50 లక్షల రూపాయల లోపు ఆదాయం వచ్చే దేవస్థానాల్లో 15 వేల రూపాయలు జీతం మరికొన్ని దేవస్థానంలో పదివేల రూపాయలు జీతాలు ఇచ్చేటట్లుగా చంద్రబాబునాయుడు ప్రణాళిక రచించారని బ్రాహ్మణులందరూ ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధి మాగుంట శ్రీనివాస్ రెడ్డికి, అసెంబ్లీ అభ్యర్థి అయిన నాకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధికంగా గెలిపించాలని ఆయన



అభ్యర్థించారు. జిల్లాలోని బ్రాహ్మణ సోదరి సోదరీమణులందరూ కూడా ఉదయం ఆరు గంటల నుండి ఉదయం 11 గంటల లోపు మన ఓట్లను వేసి మన తెలిసిన వారి ద్వారా సాయంత్రం పూట ఓట్లు వేయించాలని బ్రాహ్మణ సంఘ రాష్ట్ర నేతలు జిల్లా నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ సంఘం నాయకులు బుచ్చి రాంప్రసాద్, ఏవి రమణ, నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు వినుకొండ సుబ్రహ్మణ్యం, హనుమంతరావు శేఖర్, పద్మావతి, విజయ్, రవి శర్మ, ప్రసన్న కుమార్, మహిళా రాష్ట్ర నాయకులు కుసుమకుమారి, మల్లికార్జునరావు, తాతా ప్రసాద్, కొల్లిపల్లి సురేష్, సింగరాజు రాంబాబు, బ్రాహ్మణ సంఘ నాయకులు, అర్చకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి:ఈదా



ఒంగోలు, మేజర్‌న్యూస్ : అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఒంగోలు ఎంపి అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డి ఓటర్లకు సూచించారు. శుక్రవారం ఒంగోలులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం రంగారాయుడు చెరువు కట్టపై ఉన్న వాకర్స్ కరపత్రాలను అందజేసి కాంగ్రెస్ గెలుపుకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం గద్దలగుంటలో రోడ్ షో నిర్వహించారు. ఒంగోలుకి తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. అభివృద్ధి జరగాలంటే పాలన మారాలి, కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి, మీరందరూ కాంగ్రెస్ పార్టీ తరుపున ఎంపి గా పోటీ చేస్తున్న నన్ను మీరందరూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజలంతా మోడీ పోవాలి, రాహుల్ రావాలి అనే నినాదం చేశారు. ఈ రోడ్ షోలో నాయకులు, కార్యకర్తలు, ఓటర్లు భారీ సంఖ్యలో పాల్గొన్ని రోడ్ షోని విజయవంతం చేశారు.

శుక్రవారం ఉదయం తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎన్డీయే కూటమి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి



# కూటమి గెలుపునకు అండగా బిసీలు





**మాగుంట, దామచర్లను అఖండ మెజార్టీతో గెలిపించుకుంటాం**

**మీడియాతో బిసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసిన శంకరరావు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: కూటమి గెలుపుకు బిసీలంతా అండగా ఉంటారని, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డిని, అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని బిసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసిన శంకర్‌రావు అన్నారు. జిల్లా పర్యటనల్లో భాగంగా శుక్రవారం ఒంగోలు వచ్చిన ఆయన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. బడుగు బలహీనవర్గాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది తెలుగుదేశంపార్టీ అని అన్నారు. తెలుగుదేశం పార్టీతోనే వెనుకబడిన వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అంతే కాకుండా వివిధ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్థిక సహాయాన్ని అందించిన ఘనత తెలుగుదేశం పార్టీకే చెందుతుందని అన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నామమాత్రపు కార్పొరేషన్ ఏర్పాటుచేసి ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వకుండా కేవలం బీసీలను ఓట్ బ్యాంకింగ్‌గా వాడుకొని బీసీలను మోసం చేశారు అని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా బీసీలపై జరిగిన హత్యలు అఘాయిత్యా లకు అంతులేదు బీసీ లకు ఒక అట్రాసిటీ చట్టం లేదు అని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా బీసీలకు రాజకీయ పరంగా అభివృద్ధి జరగాలని ఆనాడు దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీ సోదరీ సోదరీ మణులు అందరూ కూడా ఎన్డీఏ కూటమికి మద్దతుగా నిలిచి నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సోమరాజు, బీసీ సీనియర్ నాయకులు కుంచాల వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ నాగరాజు,జిల్లాఉపాధ్యక్షులు ఎడవల్లి రామయ్య, అధికార ప్రతినిధి పోతుగంటి శివ నాగరాజు, నాగాంజనేయులు, శ్రీనివాసచారి, ఎర్రగొండ పాలెం నియోజకవర్గ అధ్యక్షులు ఎరపర్తి వేరే వీరయ్య, ప్రధానకార్యదర్శి బత్తిపోతల వెంకటేశ్వర్లు, పలువురు బీసీ నాయ కులు, టిడిపి నేతలు కామేపల్లి శ్రీను ఉన్నారు.

# మాగుంట, దామచర్లను గెలిపించండి

### 19వ డివిజన్‌లో కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్, పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ 19వ డివిజన్‌లో కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా ప్రచారం నిర్వహించి సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. సైకిల్ గుర్తుకు ఓటేసి దామచర్ల, మాగుంటను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో మాగుంట మరదలు శశికళ, సురేఖ, చెల్లెళ్లు సంధ్య, మేనకోడలు కీర్తి రెడ్డి, దామచర్ల సతీమణి నాగ సత్య లత, కుమార్తె శ్రీ అనిషా లక్ష్మి, అక్క మాధవి, మరదలు డా. హిమబిందు, అత్త కుమారి, ఆత్మకూరి బ్రహ్మయ్య, శ్రీహ, సాయిరామ్, తదితర నాయకులు తెలుగుదేశం, జనసేన, బీజేపీ డివిజన్ నాయకులు, అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతుల భూములు కబ్జా చేసేందుకే జగన్ రెడ్డి ల్యాండ్ టైట్లింగ్ చట్టం

## - ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్







పంగులూరు, మేజర్ న్యూస్: ల్యాండ్ టైట్లింగ్ చట్టం వల్ల రైతులు, ప్రజలు తమ భూములపై హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని , కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దుపై చంద్రబాబు సంతకం చేస్తారని ఉమ్మడి కూటమి అద్దంకి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. జె.పంగులూరు మండలంలోని కొండమూరు గ్రామంలో శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల పార్లమెంటు అభ్యర్థి తేనేటి కృష్ణ ప్రసాద్ లు ఇరువురు సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ గ్రామాల ప్రజల నుండి సమస్యలను తెలుసుకుంటూ ఈనెల మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ పేద, సాధారణ, మధ్యతరగతి రైతుల భూములు కబ్జా చేసేందుకే జగన్ రెడ్డి ఈచట్టం తీసుకొచ్చాడని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైట్లింగ్ చట్టం రద్దు పైనే చంద్రబాబు రెండో సంతకం పెడతారని గొట్టిపాటి వ్యాఖ్యానించారు. భూములకు సంబంధించి ఇప్పటి వరకు కోర్టులకు ఉన్న అన్ని అధికారాలను తీసుకెళ్లి టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (టీఆర్వో) చేతుల్లో పెట్టారని ఆందోళన వ్యక్తంచేశారు. వ్యక్తిగత కక్షలతో గ్రామాల్లో వైసీపీ నాయకులు భూములపై టీఆర్వోకు ఫిర్యాదు చేస్తే, ఆయన దానిని డిస్ప్యూట్ రిజిస్టర్లో నమోదు చేస్తే దానిపై హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. కూటమి అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఈ ప్రజా కంటక భూ హక్కు చట్టం రద్దుపైనే రెండో సంతకం పెడతారని గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

### - వృద్ధులు,దివ్యాంగులపై కనికరం లేని జగన్ రెడ్డి

సచివాలయాల, రెవిన్యూ సిబ్బంది ద్వారా ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసే అవకాశం ఉన్నా రాజకీయ లబ్ధి కోసం జగన్రెడ్డి పన్ని న పన్నాగంలో పండుటాకులు విలవిలలాడి పోయారు. గత నెల అందరికీ సచివాలయాల్లోనే నేరుగా నగదు రూపంలో ఫించన్లు పంపిణీ చేయగా ఈ నెల మాత్రం మొత్తం 65 లక్షల మందికి గాను 48 లక్షల మందికి బ్యాంకు ఖాతాలకు నగదును బదిలీ చేశారు. వాలంటీర్లు లేని కారణంగానే పెన్షన్ల పంపిణీ వ్యవస్థ స్తంభించిపోయిందని, దీనికి ప్రతిపక్ష నేత చంద్రబాబే కారణ మని విష ప్రచారం చేసుకొని రాజకీయ లబ్ధి పొందేం దుకు గాను జగన్ రెడ్డి పన్నిన కుట్రను ఉన్నతాధికారులు అమలు చేయడంతో అవ్వ తాతలు మండుటెండల్లో నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాబోయేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని ఏప్రిల్ నుండి 4 వేల రూపాయలు చొప్పున అందించి వారికి దన్నుగా నిలుస్తామని గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. కేకేఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన,బిజెపి నేతలు కార్యకర్తలు,గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

# యువతకు భరోసా చంద్రబాబు తోనే సాధ్యం

## ఎమ్మెల్యే గొట్టిపాటి తనయుడు హర్షవర్ధన్ పిలుపు

సంతమాగులూరు, మేజర్ న్యూస్ : యువతకు బంగారు భవిష్యత్తు కావాలన్నా జాబు రావాలన్న రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అవసరం ఎంతైనా ఉందని స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ తనయుడు హర్షవర్ధన్ పిలుపునిచ్చారు మండలంలోని మక్కెనవారిపాలెం గ్రామంలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి పరిశ్రమలు వస్తే యువతకు ఉద్యోగం వచ్చి బంగారు భవిష్యత్తు వస్తుందని జగన్ రెడ్డి అధికారంలోకి వస్తే ప్రతి గ్రామంలో 5000 రూపాయలు ఉద్యోగం ఇచ్చే వాలంటీర్ పోస్ట్ వస్తుందని యువతకు ఉద్యోగం రావాలన్న భవిష్యత్తు కావాలన్నా విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు టిడిపి



మేనిఫెస్టోలో చెప్పినట్లు సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రంలోని అని వర్గాలకు న్యాయం చేకూరుతుందని యువతకు చదువును బట్టి ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయని ఆయన అన్నారు టిడిపి మేనిఫెస్టో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి ఆయన ప్రచారం నిర్వహించారు చంద్రబాబు అధికారంలోనికి రాగానే మెగా డీఎస్సీ తో పాటు ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాల కల్పించటమే ధ్యేయంగా పెట్టుకున్నారని రాష్ట్రానికి పరిశ్రమలు రావాలన్న అభివృద్ధి జరగాలన్న టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో సాధ్యమని ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు బాపట్ల పార్లమెంట్ టిడిపి మహిళా కార్యనిర్వాహ కార్యదర్శి నాగు బోతు సుజాత సీనియర్ నాయకులు చేవూరి వాసు రెడ్డి చౌదరి బాబు మండల టిడిపి అధ్యక్షులు గారి పత్రి వెంకటరావు మండల మహిళా టిడిపి అధ్యక్షులు కొనికి గోవిందమ్మ పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు

# మహాశక్తి పథకాలతో అధిక ప్రయోజనం

## - గొట్టిపాటి ఝాన్సీ

అద్దంకి మేజర్ న్యూస్. తెదేపా ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని మహాశక్తి పథకాలతో మహిళలకు అధిక ప్రయోజనం చేకూరుతుందని గొట్టిపాటి ఝాన్సీ అన్నారు. కొరిసపాడు మండలం కుర్రవానిపాలెం గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా సతీమణి



గొట్టిపాటి ఝాన్సీ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల కోసం టిడిపి ప్రవేశపెట్టిన మహాశక్తి పథకాలతో మహిళలకు ఎంతో ప్రయోజనం చేకూరనుందని ప్రత్యేకించి 18ఏళ్ల నుంచి 60ఏళ్లలోపు ప్రతిమహిళకు ఆడబిడ్డనిధి కింద నెలకు రూ.1500, తల్లికివందనం పేరిట ఎంత మంది పిల్లలు చదువున్నా వారందరికీ ఒక్కొక్కరికి రూ.15వేల సాయం, దీపం పథకం ద్వారా ఏడాదిలో మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇవ్వడంతో పాటు ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా మహిళలందరికీ 100శాతం రాయితీతో ఆర్టీసీ సేవలను అందించడం జరుగు తుందన్నారు. టీడీపీతోనే



మాహిళా సాధికారత సాధ్యమని, టీడీపీ ప్రభుత్వంలో మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందాయన్నారు. చంద్రబాబు ప్రారంభించిన డ్వాక్రా సంఘం నేడు విస్తరించిందని, మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు మహిళలకు అండగా నిలుస్తాయన్నారు. ప్రతిఒక్కరూ ఆలోచించి అభివృద్ధి చేసే కూటమి అభ్యర్థులను గెలిపించాలని గొట్టిపాటి ఝాన్సీ కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన,బిజెపి నేతలు, కార్యకర్తలు, గొట్టిపాటి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నాడు-నేడు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

కొత్తపట్నం, మేజర్న్యూస్: ప్రభుత్వం నాడు నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాల కంటే ధీటుగా మార్చే ఉద్దేశంతో పాఠశాలలను అభివృద్ధి చేస్తుందని నాడు-నేడు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్ బాబు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం కొత్తపట్నం హైస్కూల్లో జరుగుతున్న నాడు నేడు రెండవ దశ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ



నియమ నిబంధనలను అనుసరించి నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని తెలిపారు. బేల్దారు మేస్త్రి, గ్రానైట్ పరిచే వారికి పలు సూచనలు ఇచ్చారు. బంగారంతో సమానంగా ప్రభుత్వం గ్రానైట్ రాళ్లను ఇస్తుంటే వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పనులు వేగవంతంగా జరుగు తుండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాడు-నేడు ఏఈ రామ్మోహన్, హైస్కూల్ ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్రీదేవి, స్టాఫ్ సెక్రటరీ హరిబాబు, నాగేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోత వరానికి చెందిన 30వైసీపీ కుటుంబాలు టిడిపి లో చేరికలు



దర్శి, మేజర్ న్యూస్. మండలం లోని పోతవరం గ్రామానికి చెందిన 30 కుటుంబాలు వై. సి. పి. ని వీడి టిడిపి లోకి చేరారు. లలిత్ సాగర్ గ నివాసం వద్ద దర్శి మండలం, పోతవరం పంచాయతీ వాసులు దాదాపు 30కుటుంబాలు వైసిపి ని వీడి తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ గారి సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరటం జరిగినది.



# రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిన జగన్

## గొట్టిపాటి కి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



దర్శి, మేజర్ న్యూస్: రాష్ట్రాన్ని జగన్ మోహన్ రెడ్డి అన్ని వ్యవస్థ లను నాశనం చేసి రాష్ట్రాన్ని అంధకారం లో నెట్టాడని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. మండలం లోని తిమ్మాయ పాలెం, దేవ వరం, కట్టుబడి వారి పాలెం, శేషం వారిపాలెం, పోతవరం గ్రామాల లో ఎన్. డీ. ఎ కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి, యం. పి అభ్యర్థి మాగుంట శ్రీనివాస రెడ్డి తరుపున దేవినేని, గరికపాటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవినేని మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం రైతులు ను నాటేటా ముంచిందని, సాగు, తాగు నీరు కూడా లేదన్నారు. టిడిపి హయాంలో రైతులు అభివృద్ధి కోసం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమం లను ప్రవేశ



పెట్టడం జరిగిందన్నారు.టిడిపి హయాంలో 72 శాతం పూర్తి అయిన పోలవరం ప్రాజెక్ట్ ను నిర్వీర్యం చేశారు అన్నారు.నీతి నిజాయితీ కి మారు పేరు గొట్టిపాటి కుటుంబం అని అన్నారు. దర్శి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ గరికపాటి వెంకట్ మాట్లాడుతూ గొట్టిపాటి లక్ష్మి, మాగుంట శ్రీనివాస రెడ్డి ని సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎన్. డీ. ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ గత 40 సంవత్సరాలు నుండి తమ కుటుంబం ప్రజా సేవ లో ఉందని, ప్రజా సమస్యలు పరిష్కారానికే గొట్టిపాటి కుటంబం అంకితం అయ్యిందని అన్నారు.

## పెన్షన్ కోసం పడిగాపులు కాస్తున్న అవ్వ తాతలకు మజ్జిగ పంపిణీ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో పెన్షన్ కోసం అవ్వ తాతలు బ్యాంకుల వద్ద పడి కాపులు కాస్తున్న నేపథ్యంలో వెలుగు కార్యాలయం ఏపీయం పిచ్చయ్య ఆధ్వర్యంలో పెన్షన్ కోసం బ్యాంక్ వద్ద వేచి చూస్తున్న ముసలవ్వలకు, తాతలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజకుమారి, సుశీల పాల్గొన్నారు.

## టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి: గొట్టిపాటి



బల్లికురవ, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కొప్పెరపాడు గ్రామం నుండి ముస్లిం సామాజిక వర్గానికి చెందిన 20కుటుంబాలు వైసిపిని వీడి ఎమ్మెల్యే సమక్షంలో చిలకలూరిపేటలోని ఆయన నివాసంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరిలో షేక్ సైదా, సుభాని, బాసా, చిన్న సైదా, జాన్ సైదా, వలి జగ్గయ్య, చిన్న మస్తాన్, సైదా, బడావలి మహబూబ్ సుభాని,చిన్న మస్తాన్,బాజీ తదితరులను ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి హయాంలో కడపలో హజ్ హౌస్ 90శాతం పూర్తి చేస్తే, జగన్ మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేయ లేకపోయాడన్నారు. హజ్ యాత్రికులకు రూ. లక్ష సాయం అందిస్తామని,షాదీఖానాలు,మసీదుల మరమ్మత్తులకు నిధులు కేటాయిస్తామన్నారు. నూరుబాషా కార్పొరేషన్ ద్వారా రూ.100 కోట్లు ఇస్తామని, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా రూ.5లక్షలకు వడ్డీలేని రుణాలు ఇప్పిస్తామన్నారు. ఇమామ్, మౌజన్లకు రూ.10వేలు, రూ.5వేల గౌరవ వేతనం ఇస్తామన్నారు. 4 శాతం రిజర్వేషన్ కోసం సుప్రీంకోర్టులో పోరాడి టిడిపి అండగా నిలుస్తుందని. మళ్లీ దుల్హన్, విదేశీ విద్య, రంజాన్ తోఫా పునరుద్ధరిస్తామన్నారు. మరో పది రోజుల్లో జరగబోయే ఎన్నికల్లో విధ్వంస పాలనకు ముగింపు పడుతుందన్నారు. పార్టీలో చేరిన వారు తెలుగుదేశం భారీ విజయానికి కృషిచేయాలని ముస్లింలకు జగన్ రెడ్డి చేసిన ద్రోహాన్ని ముస్లిం సమాజానికి తెలియపరచి వారిని చైతన్యవంతులను చేయాలని దిశానిర్దేశం చేశారు.

## ఈవిఎంల కమిషనింగ్ ప్రక్రియను లోపాలు లేకుండా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈ.వి.ఎంల కమిషనింగ్ ప్రక్రియను ఎలాంటి లోపాలు లేకుండా నిబంధనల ప్రకారం నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఈ.వి.ఎం.ల కమిషనింగ్ నిర్వహిస్తున్న స్థానిక రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (రావ్ అండ్ నాయుడు ఇంజనీరింగ్ కాలేజీ)ను శుక్రవారం ఆయన సందర్శించి ఈ ప్రక్రియ నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. బ్యాలెట్ పేపర్ లోడింగ్, అవసరమైన చోట సీల్ వేస్తున్న విధానాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వెంట నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ సుబ్బారెడ్డి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, ఏ.ఆర్.ఓ.లు ఉన్నారు.

- కూటమికి ఓటేస్తే పథకాలకు ముగింపే
- ఫ్యాన్ గుర్తుకు వేయండి, సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ స్థాపించుకుందాం
- రోడ్ షోలో సియం జగన్మోహన్‌రెడ్డి

# బాబును నమ్మకండి





కనిగిరి, మేజర్‌న్యూస్: చంద్రబాబుకు ఓటు వేస్తే అన్ని పథకాలకు ఇక ముగింపేనని సీఎం జగన్ అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కనిగిరి పట్టణంలోని పామూరు బస్టాండ్ సెంటర్లో మాట్లాడుతూ చంద్రబాబును నమ్మడం అంటే కొండచిలువ నోట్లో తలపెట్టడమేనన్నారు. 14 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు ఒక్క మంచి పని కూడా చేయలేదని ఇప్పుడు మళ్లీ మోసం చేయడానికి వస్తున్నాడని సీఎం జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యా,వైద్య రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని అన్నారు. గతంలో ఎన్నడూ చూడని పాలనను 59 నెలల్లో చూసారని ప్రతి రంగంలో విప్లవం సృష్టించామని అన్నారు. గతంలో ఎప్పుడైనా ఇంత మంచి జరిగిందా ప్రజలకు మంచి పాలన అందించి ఓటు అడుగుతున్నా ప్రతి వర్గాన్ని ఆదుకున్నాం, తోడుగా నిలిచాం ప్రోత్సహించాం అని సీఎం జగన్ పేర్కొన్నారు. 2014 ఎన్నికల్లో గా మేనిఫెస్టోలో చెప్పిన ఏ ఒక్క హామినేనా చంద్రబాబు నెరవేర్చాడా, ప్రత్యేక హెూదా తెచ్చాడా... అది కూడా కేంద్రానికి తాకట్టు పెట్టేశాడు అని విమర్శించారు. మూడు పార్టీలు కలిసి మళ్లీ సూపర్ సిక్స్ పథకాలంటే వస్తున్నారు వారిని నమ్మాలా అని అన్నారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇంటింటికి కేజీ బంగారం, బెంజ్ కార్ బి ఇస్తామంటూ నమ్మిస్తారు నమ్ముతారా అన్నారు. రకరకాల అబద్ధాలతో ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారు విలువలు, విశ్వసనీయత లేని మనుషులకు గుణపాఠం చెప్పాలని పిలుపు నిచ్చారు .పథకాలు కొనసాగాలన్న, వాలంటీర్లు ఇళ్ళకి రావాలన్నా , అవినీతి లేని పాలన సాగాలన్న 2 బటన్లు ఫ్యాన్ గుర్తుకు నొక్కాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో 175కు 175 ఎమ్మెల్యే , 25 ఎంపీ సీట్లు వైసీపీకి కట్టబెట్టండి అని విజ్ఞప్తి చేశారు. అవ్వ తాతలకు ఎన్నికల కు రెండు నెలల ముందు కేవలం రూ. వెయ్యి పెన్షన్ చంద్రబాబు ఇచ్చేవాడని అవ్వ తాతలకు రూ.3వేలు పెన్షన్ చేసింది మీ బిడ్డ అని తెలిపారు. చంద్రబాబు పాపిష్టి కళ్ళు అవ్వ, తాతలపై పడ్డాయని అందుకే ఇళ్ల వద్ద అందుతున్న పెన్షన్లు తన మనిషి నిమ్మగడ్డ రమేష్ ద్వారా చీఫ్ ఎలక్షన్ కమిషన్ కి లేఖ రాసి వాలంటీర్లను అడ్డుకున్నారని పింఛన్లు డబ్బులు బాంక్యుల్లో వేసి ఆఫీసులు చుట్టూ తిప్పుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన రైతుల రుణాలు, పొదుపు సంఘాల రుణాలు మాఫీ, మహాలక్ష్మి పథకం క్రింద 25 వేలు, ఇంటికో ఉద్యోగం, అర్హులైన వారికీ 3 సెంట్లు స్థలం, పక్కా గృహాల నిర్మాణం వంటి వాగ్దానాలు చేసి ఒక్కటైనా నెరవేర్చారా అని ప్రశ్నించారు. రైతు భరోసా, సున్నా వడ్డీ, సకాలంలో ఇన్పుట్ సబ్సిడీ, 25 లక్షల ఆరోగ్యశ్రీ, జగనన్న ఆరోగ్య సురక్ష, విలేజి క్లినిక్, అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, కాపునేస్తం, వాహన మిత్ర, చేదోడు, నాడు-నేడు ద్వారా విద్యా, వైద్య రంగాల అభివృద్ధి వంటివి కొనసాగాలంటే మీ జగన్ అధికారంలోకి రావాల్సి ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో దుష్ట చతుష్టయానికి బుద్ధి చెప్పి వైసీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ, మాజీ ఎమ్యెల్యే కదిరి బాబురావు, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, పిడిసిసి బ్యాంకు చైర్మన్ ప్రసాద్ రెడ్డి,జడ్పిటిసి కస్తూరిరెడ్డి, రీజనల్ డిప్యూటీ కోఆర్డినేటర్ సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి సమస్యలంటే అంత చులకనా: ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి సమస్యలంటే అంత చులకనా కనిగిరి అభివృద్ధిపై నోరు మెదపని సీఎం జగన్‌పై కనిగిరి టీడీపీ ఎమ్యెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నిప్పులు చెరిగారు .స్థానిక టీడీపి కార్యాలయంలో విలేఖర్లతో మాట్లాడారు. నాడు ప్రతిపక్ష నేతగా వచ్చి డయాలసిస్ సెంటర్కు వసతులు, వైద్య సిబ్బంది ఏర్పాటు చేస్తానని నేడు ఆ ఊసే ఎత్తలేదన్నారు. కనిగిరిలో రా..కదరిరా సభలో 2 లక్షల ప్రజల సమక్షంలో కనిగిరి అభివృద్ధిపై 5 ప్రధాన హామీలు ఇచ్చిన చంద్రబాబు కావాలా? కనిగిరి అభివృద్ధిపై నోరు మెదపని జగన్ కావాలా? ప్రజలే నిర్ణయించుకోవాల్సిన అవసరం వుందన్నారు .నాడు ప్రతిపక్ష నేతగా కనిగిరి వచ్చినప్పుడు కనిగిరి డయాలసిస్ సెంటర్కు అన్ని మౌళిక వసతులు కల్పించడంతో పాటు వైద్య సిబ్బందిని కూడా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఆ హామీని అధికారంలో ఉన్న ఈ 5 ఏళ్లు నెరవేర్చకపోగా తిరిగి ఆ హామీని పట్టించుకోలేదన్నారు. వాలంటీర్లు, పెన్షన్ల గురించే కానీ కనిగిరి ప్రాంత అభివృద్ధి గురించి ఒక్క హామీ ఇవ్వలేదన్నారు. 2014లో చంద్రబాబు 200 రూ నుంచి 2వేలు చేశాడు. జగన్ 5 ఏళ్లలో ఏడాదికి 250రూ చొప్పున పెంచుకుంటూ 3వేల వరకు పెంచాడని తెలిపారు. ఇదే పెన్షన్ గురించి టి.డి.పి మేనిఫెస్టో చూపిస్తూ మాట్లాడిన జగన్కు చంద్రబాబు ఇచ్చిన పెన్షన హామీ గురించి మాట్లాడకపోవడం చూస్తుంటే వృద్ధుల పట్ల జగన్కు ఉన్న ప్రేమ ఎలాంటిదో అర్ధం చేసుకోవచ్చునని అన్నారు. ఏప్రిల్, మే, జూన్ మాసాలకు నెలకు 1000రూ. చొప్పున పెంచి జూలై నెలకు 4వేలు తో కలిపి ఒకేసారి 7వేల రూపాయలు ఇస్తానని చంద్రబాబు హామీ ఇచ్చి వృద్ధులకు అండగా వున్నాడని తెలిపారు. వికలాంగుల పెన్షన్ను 3వేల నుంచి ఒకేసారి రెట్టింపు చేసి 6వేలు చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. బి.సి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తానని చంద్రబాబు హామీ ఇచ్చాడని చెప్పారు. నాడు టి.డి.పి హయాంలో చంద్రబాబు కనిగిరికి ట్రిపుల్ ఐటీని తీసుకొస్తే అధికారంలో ఉన్న వై.సి.పి గాలికొదిలేయడమే కాకుండా కనీసం ఈరోజు కూడా ఆ ట్రిపుల్ ఐటీ గురించి మాట్లాడకపోవడం చూస్తుంటే కనిగిరి ప్రాంతంపై ఎంత ప్రేమ వుందో అర్ధం అవుతుందన్నారు. యువగళంకు వచ్చిన యువనేత నారా లోకేష్ అజీస్పురం క్రాస్ రోడ్డు వద్ద నియోజకవర్గ ప్రజల త్రాగునీటి కష్టాలు తీర్చేందుకు అవసరమైన సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు ఏర్పాటు చేస్తామని మైలురాయి వేసి హామీ ఇచ్చారు ఇదీ చంద్రబాబుకు లోకేష్‌కు కనిగిరి పట్ల వున్న నిబద్దత కనిగిరిలో వలసల నివారణ లేకుండా చేసేందుకు తీసుకొచ్చిన నిమ్జ్ గురించి కూడా ఒక్క మాట మాట్లాడలేదన్నారు. రైల్వే లైన్ గురించి మాట్లాడలేదు. సమ్మర్ స్టోరేజి ట్యాంకు గురించి మాట్లాడలేదు. ఇలా కనిగిరి సమస్యలపై మాట్లాడడానికే జగన్ భయపడ్డాడు అంటే రేపు కనిగిరికి ఏమి మేలు చేయగలరో ఆలోచిం చాలని కోరారు. ఈ సమావేశంలో టీడీపి నాయకులు రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, షేక్ ఫిరోజ్, తమ్మనేని వెంకటరెడ్డి, దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, షరీఫ్, జంషీర్, తిరుపాలు, బుల్లా బాలబాబు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌ను కలిసిన గరికపాటి



దర్శి, మేజర్‌న్యూస్: సైకో ప్రభుత్వాని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని దర్శి జనసేన ఇంచార్జ్ గరికపాటి వెంకట్ అన్నారు. దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి గరికపాటి వెంకట్ గిద్దలూరు ఎన్నికల ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. పవన్ కళ్యాణ్‌కు వెంకట్ పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భ ంగా పవన్ కళ్యాణ్ వెంకట్ తో మాట్లా డుతూ దర్శి జనసేన పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేసిన మీకు ఉమ్మడి ప్రభు త్వం ఏర్పాటు జరగగానే మంచి సము చిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చి నట్లు తెలిపారు. ఈ విషయం తెలిసిన దర్శి నియోజకవర్గ గరికపాటి జనసేన అభిమానులు ఆనందంతో హర్షం వ్యక్తం చేశారు.